కరీంనగర్ వార్త
గురువారం 8, సెప్టెంబర్ 2022 16 పేజీలు

## తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్




16వ పేజీలో...

# బతుకమ్మ చీరెల ఉత్పత్తి లక్ష్యం పూర్తయ్యేనా..!



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరెలను అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. బతుకమ్మ చీరెల తయారీలో సిరిసిల్ల నేత కార్మికులు నిమగ్నమయ్యారు. చీరెల తయారీ లక్ష్యం గడువు ఇప్పటికే ముగియగా ఉత్పత్తి పూర్తికాకపోవడంతో ఈ నెల 20 లోగా పూర్తి చేస్తామని చేనేత, జౌళి శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు ప్రభుత్వం బతుకమ్మ చీరెల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఏ ఏడాది 190 రంగుల్లో 19 డిజైన్‌లలో చీరెలను తయారు చేస్తున్నారు. ఏప్రిల్ 20 నుంచి సిరిసిల్లలో బతుకమ్మ చీరెలు ఉత్పత్తి ప్రారంభం అయింది. 159.73 కోట్ల వ్యయంతో మొత్తం చీరెల ఆర్డర్లు 4 కోట్ల 72 వేల మీటర్లు తయారు చేయాలని ఆర్డర్ ఇచ్చారు. సిరిసిల్ల పట్టణంతో పాటు టెక్స్‌టైల్ పార్క్‌లో 136 చిన్న తరహ పరిశ్రమలు, 136 మ్యాక్స్ సంఘాలకు అనుమతి ఇచ్చారు.



- చీరెల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- ఇప్పటి వరకు 3 కోట్ల మీటర్ల బట్ట తయారీ
- 4 కోట్ల 72 లక్షల మీటర్ల ఉత్పత్తి లక్ష్యం
- ఈ నెల 20 వరకు పూర్తి చేస్తామంటున్న అధికారులు
- చీరెల తయారీకి కార్మికుల కొరత కారణం
- పదివేల పవర్‌లూంలపై బతుకమ్మ చీరెల తయారీ



## గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరగాలి

రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్



2వపేజీలో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఈ నెల 9న జరిగే వినాయక నిమజ్జనం సజావుగా సాంప్రదాయబద్దంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్షించారు.

## నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



2వపేజీలో...

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ధేశించిన లక్ష్యం మేరకు సాధించాలని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, కొత్తపల్లి మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు.

## పిల్లల మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పునాది వేయాలి

- వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా చూడాలి
- రాగి, జొన్నలు అలవాటుగా మారాలనే ఉద్ధేశ్యంతోనే అంగన్‌వాడి కేంద్రాలలో మిల్లెట్ పుడ్ పెస్టివల్
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- చంద్రంపేట, వీర్నపల్లి అంగన్‌వాడి కేంద్రాల తనిఖీ

2 లో..



# బతుకమ్మ చీరెల ఉత్పత్తి లక్ష్యం పూర్తయ్యేనా..?

మొదటి పేజీ తరువాయి

ఇప్పటి వరకు మొత్తం 3 కోట్ల వరకు బతుకమ్మ చీరెల బట్ట ఉత్పత్తి చేశారు. ఇంకా ఒక కోటి 72 లక్షల మీటర్ల బట్టను అందించాల్సి ఉంది. ఆగస్టు 15లోగా బతుకమ్మ చీరెలను తయారు చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికి ఉత్పత్తి కాలేదు. దీంతో ఈ నెల 20 వరకు మిగిలిన బతుకమ్మ చీరెల బట్టను తయారీ చేసి ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పది వేల మరమగ్గాలపై బతుకమ్మ చీరెల తయారీ కొనసాగుతుండగా సుమారు ఐదు వేల మంది నేత కార్మికులు పని చేస్తున్నారు. కార్మికుల కొరత వలనే ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందని చేనేత, జౌళి శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 20లోగా బతుకమ్మ చీరెలను తప్పని సరిగా అందిస్తామని అధికారులు పెర్కొంటున్నారు. మద్యలో కార్మికులు పాలిస్టర్ బట్టకు కూలీ పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించడంతో కొద్ది రోజుల పాటు చీరెల తయారీకి విఘాతం కలిగింది. ఈ సారి కలర్ పోగులతో బతుకమ్మ చీరెలను తయారు చేయాల్సి ఉండడంతో పొద్దంత మాత్రమే కార్మికులు చీరెలను తయారు చేస్తున్నారు. రాత్రి సమయంలో కలర్‌పోగులు కనిపించే పరిస్థితి లేకపోవడం కూడ ఉత్పత్తి నిలిచిపోవడానికి ఒక కారణం అయింది. నేత కార్మికుల ఉపాది కోసం ప్రభుత్వం ప్రతి ఏటా బతుకమ్మ చీరెల తయారీ ఆర్డర్‌ను సిరిసిల్ల నేత కార్మికులకు ఇస్తున్నారు. బతుకమ్మ చీరెల తయారీతో నేత కార్మికుల జీవన విదానం మారిపోయింది. చీరెల తయారీతో ఒక్కో కార్మికునికి కనిష్టంగా 16 వేల నుంచి 20 వేల వరకు వేతనం చేతికందుతుంది. మంచిగా కష్టపడే కార్మికులకు ఇంకా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటి వరకు తయారు అయిన చీరెలను పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహలు చేస్తున్నారు.



**త్వరలో లక్ష్యాన్ని పూర్తి చేస్తాం: చేనేత, జౌళి శాఖ ఎడి సాగర్**



ఈ నెల 20 లోగా బతుకమ్మ చీరెల తయారీని పూర్తి చేస్తామని చేనేత, జౌళి శాఖ ఎడి సాగర్ తెలిపారు. ఇప్పటి వరకు మూడు కోట్లకు పైగా బతుకమ్మ చీరెల బట్ట ఉత్పత్తి అయి ందన్నారు. మిగతా బట్టను ఉత్పత్తి చేసి చీరెలను అందజేస్తామని ఆయన తెలిపారు. 136 మ్యాక్స్ సంఘాలు, 136 చిన్న తరహ పరిశ్రమలకు బతుకమ్మ చీరెల తయారీకి ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్మికుల కొరత కూడ ఉత్పత్తి తగ్గిపోవడానికి కారణమని ఆయన తెలిపారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరగాలి

మొదటి పేజీ తరువాయి



కరీంనగర్‌లో ఏ పండుగ అయినా అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి సోదర భావంతో జరుపుకుంటారన్నారు. కరీంనగర్ శాంతి, సామరస్యానికి మారుపేరని, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడాది కూడా వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో సాంప్రదాయ బద్ధంగా అట్టహాసంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఎక్కడైతే లాండ్ ఆర్డర్ బాగుంటుందో అక్కడ అభివృద్ధి చెందుతుందని, అన్నారు. కరీంనగర్ మండపాలలో ఏర్పాటు చేసిన వినాయకులను మానకొండూర్ చెరువు, కొత్తపెల్లి చెరువు, చింతకుంట కెనాల్‌లో నిమజ్జనం చేయుటకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద పకడ్బందీ బార్ కేడింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఒక్కొక్క పాయింట్ వద్ద రెండు పెద్ద క్రేన్లు, ఒక క్రేన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం స్థలాలలో గజ ఈతగాళ్లను మూడు షిప్టులలో నియమించాలని ఆదేశించారు. ఈ సారి అన్ని చెరువులలో, జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉందన్నారు. గణేష్ నిమజ్జనాన్ని రాత్రి 12 గంటల నుంచి 1 గంట వరకు పూర్తయ్యేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలన్నారు. నిమజ్జనానికి గ్రానైట్ యజమానులు క్రేన్లను ఏర్పాటు చేస్తారన్నారు. వినాయకులు వెళ్లే రూట్లలో ప్రమాదాలు జరగకుండా విద్యుత్ లైన్లను పైకి లేపాలని సూచించారు.. కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ ప్రతి నిమజ్జనం స్తలంలో ఒక ప్రత్యేకాధికారిని నియమించామని తెలిపారు. అన్ని నిమజ్జన స్తలాలలో లైటింగ్ ఏర్పాట్లు, బార్ కేడింగ్, క్రేన్లు, స్విమ్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనం రోజున జిల్లాలో వైన్‌షాపులు, బార్‌లు, బెల్ట్‌షాపులను మూసివేయించుటకు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిసిటీ, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 3వేల గణేష్ విగ్రాలను ఏర్పాటు చేశారని, కరీంనగర్‌లో 900 పెద్ద గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో వైషమ్యాలు పెంచే విధంగా పోస్టింగ్ చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నగర మేయర్ సునీల్‌రావు, అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్‌లాల్, గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చంద్రమోహన్, డిఎంహెచ్‌వో జువేరియా, డిపివో వీరబుచ్చయ్య, ట్రాన్స్‌కో ఎస్‌ఈ గంగాధర్, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, జిల్లా అధికారులున్నారు.

# బీసీ విద్యార్థి గర్జనను విజయవంతం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం నేతల పిలుపు



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆద్వర్యంలో ఈ నెల 16న జిల్లా కేంద్రంలో తలపెట్టిన విధ్యార్థి గర్జనను విజయవంతం చేయాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆది మల్లేషం, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్‌తో కలిసి కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ బృందావన్ గార్డెన్‌లో నిర్వహించనున్న విధ్యార్థి గర్జనకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా బిసి, ఎస్సీ, ఎస్టీ నాయకులందరూ తరలిరావాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. దాదాపు 3500 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విధ్యార్థులను, కళాశాలల యాజమాన్యాలను వేదింపులకు గురిచేస్తున్నాయన్నారు. సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు వెంటనే ప్రారంభించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. బిసి యువజన సంఘం అధ్యక్షుడు అనుమాస నితిన్ కుమార్, నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, వీణవంక దిలీప్, కొల్లూరు భార్గవ్, దీకొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

# పిల్లల మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పునాది వేయాలి

మొదటి పేజీ తరువాయి



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** పోషణ మాసంలో బాగంగా అంగన్‌వాడి కేంద్రాలలోని పిల్లలకు మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి గట్టి పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ పోషణ మాసం కార్యక్రమంలో బాగంగా సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట, వీర్నపల్లి మండలంలోని వీర్నపల్లి, అడవిపదిర గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోషణ మాసం కార్యక్రమంలో బాగంగా అంగన్‌వాడి కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ అవుతున్నాయా…అని అంగన్‌వాడి టీచర్‌లను కలెక్టర్ ప్రశ్నించారు. నమోదు అయిన పిల్లలందరికి స్రీనింగ్ పరీక్షలు చేశారా లేదా అని వివరాలు కనుక్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులకు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డులు అందించారా అంటూ ప్రశ్నించారు. అంగన్‌వాడి కేంద్రాలలో రిజిష్టర్‌లను పరిశీలించారు. పిల్లల ఎత్తులు, బరువును కొలిపించి పరిశీలించారు. ఆంగ్ల అక్షరమాల, నంబర్‌ల గురించి అడిగి పిల్లల అవగాహన స్తాయిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, వారి ఆరోగ్య పరిస్థితితులు, విద్యార్థుల హాజరు గురించి ఆయా కేంద్రాల టీచర్‌లు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ నెల నుంచి ప్రతి నెలా రెండవ శనివారం జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలలో మిల్లెట్ పుడ్ పెస్టివల్‌ను నిర్వహించాలని ఇప్పటికే స్పష్టం చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల బాగస్వామ్యంతో పిల్లలందరికి రాగి, జొన్న తదితర చిరు దాన్యాలతో కూడిన లడ్డూలు అందించి మిల్లెట్ పుడ్ పెస్టివల్‌ను విజయవంతం చేయాలని సూపర్‌వైజర్, అంగన్‌వాడి కేంద్రాల టీచర్లను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మున్సిపాలిటీల్లో నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలను ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. అధికారులు నిమజ్జనం, శోభాయాత్ర జరిగే ప్రదేశాలలో పనుల ప్రగతిని సమీక్షించాలని, శానిటేషన్ పనులు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైడే కార్యక్రమాలను మంగళ, శుక్రవారాలతో పాటు ఆదివారం కూడా 3 రోజుల పాటు జరిగేలా చూడాలన్నారు. పబ్లిక్ హెల్త్ వారు తరచూ తనిఖీలు నిర్వహించాలని, ప్రతి మున్సిపాలిటీ వారీగా కొత్త పించన్ల కొరకు వచ్చిన ధరఖాస్తులను పరిశీలించాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాల కొరకు స్థలాలను గుర్తించి ప్రారంభించాలన్నారు. పట్టణ ప్రగతి పనులలో గుత్తేదారులు అలసత్వం వహిస్తూ పనుల ఆలస్యానికి కారకులైతే వెంటనే వారి కాంట్రాక్టును రద్దు చేసి వేరే వారితో పనులను పూర్తి చేయించాలన్నారు. మున్సిపాలిటీలకు కేటాయించిన విఆర్‌వోలకు ట్యాక్స్ కలెక్షన్, ఫీల్డ్ పనులను కేటాయించి పనులు వేగవంతమయ్యేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాట్సాల్ టొప్పో, మున్సిపల్ కమిషనర్లు తదితరులున్నారు.



# యూనియన్ బ్యాంక్ బాధితులకు న్యాయం చేయాలి

## ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ దీకొండ మహేంధర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని గొల్లపల్లి మండలంలో మండల అధ్యక్షుడు ముల్కాల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ దీకొండ మహేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలోని యూని యన్ బ్యాంక్‌లో బిజినెస్ కరాస్పాండెంట్‌గా గత కొన్ని రోజులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములపల్లి(ఇబ్రహీంనగర్) గ్రామానికి చెందిన బొమ్మ అంజయ్య గొల్లపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల ఖాతాదారులతో మంచి



వ్యక్తిగా నటించి ఆ బ్యాంక్ ఖాతాదారులను నమ్మించి బ్యాంక్ యాజమాన్యం సహకారంతో దాదాపు 2 కోట్లకు పైగా డబ్బుతో ఉడాయించిన వ్యక్తిని పోలీసు శాఖ వారు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా మోసం చేసిన వ్యక్తిని ఎక్కడున్నా తక్షణమే అరెస్ట్ చేసి పేదల రెక్కల కష్టం చేసుకొని వారి పిల్లల అవసరాల నిమిత్తం ఖాతాలో దాచుకున్న వారికి అన్యాయం చేసాడని,కాబట్టి వెంటనే బాధితులకు వారి డబ్బులు తిరిగి చెల్లించాలని డిమండ్ చేస్తూ సంబందిత అధికారులు విచారణ పేరుతో నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బాదితుల పక్షాన ఎమ్మార్పిఎస్ ఎంతటి పోరాటానికి అయిన సిద్దంగా ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చెవులమద్ది రమేష్,ఒరుగంటి శేఖర్,జిల్లా సీనియర్ నాయకులు నక్క విజయ్,చిర్ర లచ్చయ్య,పట్టణ అధ్య క్షులు చెవులమద్ది చందు,బిరుదులు లక్ష్మణ్, కొత్తూరి బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పియంఎల్‌యూ జిల్లా కో ఆర్డినేటర్‌గా తాడూరి శ్రీనివాసచారీ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల వలస కార్మికుల హక్కులు, సంక్షేమ పట్ల నిబద్దత, ప్రవాసి మిత్ర లేబర్ యూని యన్‌లో సభ్యుడిగా చేరి పని చేయాలనే ఆసక్తి, నాయ కత్వం లక్షణాలను గుర్తించి గొల్లపల్లి మండలానికి చెందిన తాడూరి శ్రీనివాస్‌ను జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ నియమిస్తున్నట్లు ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అద్యక్షుడు స్వదేశ్ పరికిపండ్ల తెలిపారు.ప్రజలు బ్రతుకుదెరువు కోసం,అంతర్గత వలసలు (ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రం,ఒక జిల్లా నుండి మరొక జిల్లా),అంతర్జాతీయ వలసలు (మనం దేశం నుండి ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు) ఉద్యోగం,ఉపాధి కోసం వెళుతుంటారని, సురక్షితమైన, చట్టబద్దమైన వలసల కోసం ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్, ప్రభుత్వ సంస్థలు మీ ప్రాంతంలో నిర్వహించే అవగాహన, చైతన్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అనే కార్మిక సంఘం భారత కార్మిక సంఘాల చట్టం,1926 ప్రకారం రిజిష్టర్ చేయబడిన సంస్థ అని,నిబందనల ప్రకారం యూనియన్ కార్యవర్గ తీర్మానాల ప్రకారం,సూచనల ప్రకారం నడుచు కోవాల్సి ఉంటుందన్నారు. ఇది ఉద్యోగ నియామక పత్రం కాదని,సేవా కార్యక్ర మాలను నిర్వహించడం,పాల్గొనడం మాత్రమేనని అన్నారు.ఈ సందర్బంగా స్వదేశ్ తరుపున ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి నియామక పత్రాన్ని కార్యాలయంలో శ్రీనివాస్‌కు అందజేశారు.వారి వెంట మ్యాడవరం నాగభూషణం తదితరులు ఉన్నారు.

## జిల్లా కన్వీనర్‌గా నరేష్

కథలాపూర్, ప్రభాతవార్త



గత 20సంవత్సరాల నుండి దళితుల అభ్యున్నతికి కొరకు మండలంలోని సిరికొండ గ్రామానికి ప్రజా గాయకుడు బత్తుల నరేష్ ఆటపాటలతో కళాకారుడిగా ఎన్నో సేవలు అందిస్తున్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘ సాంస్కృతిక శాఖ జిల్లా కన్వీనర్‌గా నరేష్‌ను నియమించారు. ఈ మేరకు సంఘ జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి వెంకటనర్సయ్య ఇరువురికి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకానికి కృషి చేసి జాతీయ కోఆర్డినేటర్ వరుణ్‌కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి వెంకటనర్సయ్య, రాష్ట్ర అధ్యక్షులు వినయ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, చిన్నయ్యలకు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికులను అనునిత్యం కాపాడాలని టీబిజికెఎస్ నాయకుల పూజలు

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఎస్అండ్‌పిసి కార్యలయం ఆవరణలోని త్రయంబకేశ్వరుని ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద టీబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజి రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహిచారు.వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఎస్అండ్‌పిసి కార్యలయం ఆవరణలో ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కార్యలయం ఆవరణలోని త్రయంబకేశ్వరుని ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలను నిర్వహించిన వారు ఏరియాలోని గనుల్లో పని తెలిపారు. అనతరం ఆలయ నిర్వహుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్పెక్టర్ పాశ, ఎస్అండ్‌పిసి సిబ్బంది శ్రీనివాస్, టీబిజికెఎస్ నాయకులు నాగెల్లి సాంబయ్య, పెర్కారి నాగేశ్వర్ రావు, బత్తుల రమేష్, బొడ్డు వినయ్, రత్నాఊర్ ఉప సర్పంచ్ దుబ్బాక స్యరెడ్డి, తదితరులున్నారు.

## దేవంపల్లి గురుకుల్‌లో స్వచ్ఛ వారోత్సవాలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని దేవంపల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (సీఓఈ)పాఠశాలలో స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాలలోని విద్యార్థులు వసతి, తరగతి గదులు క్రీడామైదానం, వాష్‌రూమ్, డ్రైనేజీ బ్లాకులు, హ్యాండ్‌వాష్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా చేపట్టారు. విద్యార్థులకు వాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. స్వచ్ఛ గురుకుల్‌లో ప్రతి విద్యార్థి పాల్గొని కార్యమ్రాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కోరుట్ల ప్రెస్‌క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై సతీష్‌కుమార్‌లు ప్రారంభించారు. అలాగే ఝాన్సీ యూత్, మోచీ సంఘాల్లో సైతం అన న్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన్ని ముస్లీం పాత్రికేయులు నిర్వహించడం అభినందనీయమని, ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మెన్ అన్న ం అనీల్, ఎంపీపీ తోట నారాయణ, ఎంపీడీఓ నీరజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ప్రెస్‌క్లబ్ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర చంద్రశేఖర్, మల్లిఖార్జున్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, శికారీ రామకృష్ణ, దొమ్మటి అంజుగౌడ్, ఆయా యూత్‌ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో..**

కోరుట్ల రూరల్ : వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామంలో యువజన సంఘాల సంయుక్త నిర్వాహణలో అన్నదానం, చిన్నమెట్‌పల్లి గ్రామంలో ఆదర్శయూత్, మార్గదర్శి యూత్‌ల ఆధ్వర్యంలో, పైడిమడుగు రెడ్డీస్‌యూత్‌ల కుంకుమ పూజ, 50రకాల ప్రసాదాలతో నైవేధ్యాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, నవీన్, తిరుపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, మణి, శశి, మహేష్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కోర్టు సబార్డినేట్ పరీక్ష

రామగిరి-ప్రభాతవార్త



సెంటీనరీ కాలనీ మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రవాంతంగా కోర్టు సబార్డినేట్ పరీక్ష జరిగింది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కోర్టు సబార్డినేట్ పోస్టుల పరీక్షను నిర్వహించగా ప్రశాంతంగా జరిగింది. మొత్తం 120 మందికి గాను 91 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిని ముందుగానే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా రాయడానికి అనుమతి ఇచ్చినట్లు ప్రిన్స్‌పాల్ బి. విష్ణువర్ధన్ తెలిపారు. అదే విధంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారని తెలిపారు. అదే విధంగా మళ్ళీ 10,11 తేదిల్లో కూడా కోర్టు సబార్డినేట్ పోస్టుల పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునికి అభినందన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలం లోని పైడిమడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకట్రాజం ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికయ్యారు. కాగా ఆయనను కోరుట్ల మండల పరిషత్ చైర్మెన్ తోట నారాయణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్ముందు ఇలాంటి ఎన్నో పథకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గంగుల నరేశం, ఆనంద్‌రావు, శ్రీనివాస్, ఎ ంపీడీఓ నీరజ, ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, గ్రామ సర్పంచ్ దమ్మ భీమారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మెన్ ఆడెపు గణేష్, ఎంపీటీసీ గడికొప్పుల మాధురిగోపాల్, పీఏసీఎస్ చైర్మెన్ జగనో ్మహన్‌రావులతో పాటూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే కేసీఆర్ లక్ష్యం

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే సీఎం కేసీఆర్ మొదటి లక్ష్యమని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ బుధవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామంలోని పంచాయితీ కార్యలయంలో 220 మందికిపైగా ఆసరా ఫించన్‌కు నూతనంగా అర్హత సాధించిన దివ్యాంగులు, వృధృప్య, గీతా కార్మికులు, ఒంటరి మహిళల తదితర లబ్దిదారులకు ఫించన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే కేసీఆర్ మొదటి లక్ష్యం అందుకు నిదర్వనమే దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఆసరా ఫించన్ పథకంను మన తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, కమల, చావ గణేష్, రవీందర్, కారోబర్ కనకయ్య, తదితరులున్నారు.

**రత్నాపూర్‌లో ఫించన్ కార్డుల పంపిణీ..**

మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని పలువురు నూతనంగా ఆసరా ఫించన్‌కు అర్హత సాధించగా వారికి సర్పంచ్ పల్లె ప్రతిమ లబ్దిదారులకు ఫించన్ కార్డులను పంపిణీ చేసిన అమె ప్రతి పేదవారికి ఆసరా ఫించన్ అందించడమే లక్ష్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ, ఉప సర్పంచ్, కార్యదర్శి, తదితర నాయకులున్నారు.

# ప్రజల్లో ఉండే నాయకున్నే ఎన్నుకోవాలి

### : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

### పట్టణంలో పెన్షన్‌ల జాతర

కోరుట్ల, ప్రభాతవార్త

నియోజకవర్గాలకు ఎన్నికల సమయంలో వచ్చే వలసదారులను కాకుండా ప్రజల్లో ఉండే నాయకున్నే ఎన్ను కోవాలని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా మంజూరీ చేసిన పెన్షన్ స్థానిక కేధార్‌గార్డెన్‌లో, పద్మశాలీ సంఘ భవ నంలో, స్థానిక ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణం లోని అన్ని వార్డులకు సంబంధించిన పెన్షన్‌లను బుధ వారం అందజేశారు. అలాగే పలు వార్డులకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబాకర్, సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ నాయకులు విద్వే శాలను సృష్టిస్తు న్నారన్నారు. మోదీ ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలతో రాష్ట్రాల్లోని నాయ కులను, ప్రజలను గందర గోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. గత కొంత కాలంగా ఢిల్లీ నుండి బీజేపీ నాయకులు రాష్ట్రానికి కేసీఆర్ కుటుంబంపై అర్ధరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలు చూస్తు ఊరుకోబోరన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పెన్షన్‌లు మంజూరీ చేయడంతో పలు కారణా లున్నా యని, నేడు తెలంగాణ రాష్ట్రంలో 10లక్షల పెన్షన్‌ను ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. గతంలో 35లక్షలు పెన్షన్‌లుండగా, అందులో మరో 10లక్షలు కొత్తగా చేశామన్నారు. పట్టణంలో కొత్తగా 1515పెన్షన్‌లు మంజూరయ్యాయని, ఆ పెన్షన్‌లు బుధవారం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల కమీషనర్ ఎండి.ఆయాజ్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్ర తినిధులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, సర్పంచ్ ముద్దం అంజమ్మ మల్లేషం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల శ్రేయాస్సు కోసం పని చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, ఎంపిటీసీ కొత్తపెల్లి రవీంధర్, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, లోక మల్లారెడ్డి, గంగాధర్ గౌడ్, నాగుల రాజుశేఖర్ గౌడ్,బొమ్మెన స్వామి, రంగు శ్రీనివాస్ గౌడ్, పులి రాజేశం, రవి, రాజు, కార్యదర్శి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పెన్షన్ గుర్తింపు కార్డుల పంపిణీ

పెగడపల్లి - ప్రభాతవార్త :

నేడు మండలంలో లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేసేందుకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రానున్నట్లు ఎంపిడివో పుల్లయ్య తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు పద్మనాయక కళ్యాణ మండంపం పెగడపల్లిలో గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తారన్నారు.

## పాఠశాల సముదాయ సమావేశాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెగడపల్లి పాఠశాల ప్రాథమికోన్నత స్థాయి సముదాయ సమావేశాలు బుధవారం జరిగాయి.. ఈ సందర్భంగా గణితం, సామాన్య, సాంఘీక శాస్రంలకు సంబంధించిన శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్స న్ మూడు సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యంశాలలోని అభ్యాసన ఫలితాలు రాబట్టడం, మెలకువలు, మాదిరి పాఠ్యంశ ప్రధర్శనలు వివరించటం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల లచ్చయ్య, రిసోర్స్ పర్సన్స్ వీరేంధర్, లక్ష్మీరాజం, తిరుపతి, సిఆర్‌పీలు మల్లేశం, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## యోగపై విద్యార్థులకు శిక్షణ

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెగడపల్లి పాఠశాలలో బుధవారం విద్యార్థులక్టు సహజ యోగ కరీంనగర్, హైదరబాద్ వారి అధ్వర్యంలో మోగపై శిక్షణ ఇచ్చారు. యోగా ఆసనాలు చేసి చూపించారు. యోగా ద్వారా కలిగే లభాలను విద్యార్థులకు వివరించారు. సూమారు ఇప్పటికే 120 దేశాలలో లక్షలాది మంది ప్రజలు సహజయోగ సాధన ద్వారా తమ జీవితాలను ఆనందమయం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగాల లచ్చయ్య, నిర్వహకులు శ్రీనివాస్ రెడ్డి, మునీంధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గణపయ్యకు ప్రత్యేక పూజలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బధవారం తిరునహరి సత్యనారాయణ ఆచార్యులచే గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కుంకుమ పూజలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు అంకం భూమయ్య,గజంగి సత్తయ్య,సామల వీరస్వామి,గూడూరు రాజన్న,అంకం రామస్వామి,అనుమల్ల వెంకటస్వామి,చౌటపల్లి అందె లక్ష్మణ్ తిరుపతి,సమ్మయ్య,అంకం రాజన్న,కుల బాంధవులు,మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలు, వసతిగృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### అదనపు కలెక్టర్ గరిమఅగర్వాల్

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన గురుకుల విద్యాలయాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ గురుకులం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ గరిమఅగర్వాల్ అన్నారు. స్వచ్ఛ గురుకుల వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి గురుకుల పాఠశాల వసతి గృహాన్ని బుధవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. మరుగుదొడ్లు, శానిటేషన్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, ఫుడ్‌పాయిజన్, విషజ్వరాలు, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పాఠశాలల్లో, వసతిగృహాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్‌రెడ్డి, ఎంపీఓ కిరణ్, ఆర్‌సీఓ శ్రీనివాస్, వార్డెన్‌లతో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ప్రైడ్ అవార్డుకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి ఎంపిక

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్‌రెడ్డి ఇండియన్ ప్రైడ్ అవార్డుకు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. వైద్య విద్య సామాజిక రంగాలలో, అలాగే కరోనా కష్ట కాలంలో గ్రామీణ ప్రజలకు అందించిన సేవలకు గాను, అంతేకాకుండా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలను గుర్తించి, ఇండియన్ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండిపెండెన్స్, ఇంటర్‌నేషనల్ ఇండియన్ యూత్ డే సంబరాలలో భాగంగా 75 సంవతన్సరాల స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఇతనిని ఇండియన్ ప్రైడ్ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 10న హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఉన్న ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో ముఖ్య అథితుల చేతుల మీదుగా ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది, మండల ప్రజా ప్రతినిధులు అవార్డ్ గ్రహీతను అభినందించారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల మహేంద్ర మేదరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నాయకులు గైని లచ్చన్న,చింత రమేష్,షేర్ల రాజేశం,పిల్లి కిషన్ ఆద్వర్యంలో ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.మండల అధ్యక్షుడిగా మామిడిపల్లి సుధాకర్ గుల్లకోట,ఉపాద్యాక్షులు సంద తిరుపతి,ప్రదాన కార్యదర్శి పోతు రాజేంధర్,కోశాదికారి పోతు అనిల్ కుమార్,ముఖ్య సలహాదారు పోతు గంగయ్య,కార్యదర్శి మామిడిపల్లి వేణు,సంద నర్సయ్య,తదితురులను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మామిడిపల్లి సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు,కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి వీఆర్‌ఏల వినతి పత్రం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



45 రోజుల వీఆర్‌ఏల నిరవధిక సమ్మెలో భాగంగా మండల వీఆర్‌ఏలు తహసీల్దార్ కార్యాయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి చిన్నకోమటిపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని పేస్కేల్ జీవో ఉత్తర్వులు అమలు అయ్యేలా చూడాలని స్వామి వారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి మాట్లాడుతూ గత 45 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం శోచనీయమని, కావున ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి గతంలో ఇచ్చిన హామీలైన పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు పదోన్నతులు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, సర్వీస్ రూల్స్ వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇట్టి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. భారత దేశ మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఇన్‌స్పైర్ అండ్ ఇంగ్ నైట్ సంస్థలో ప్రత్యేక శిక్షణ పొందిన మోటివేషనల్ స్పీకర్ శ్రీరాం, రంజిత్‌లు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, భావ వ్యక్తీకరణ, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలని జీవితంలో తాము ఎంచుకునే లక్ష్యం, తల్లిదండ్రుల గొప్పతనం తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వర్, ఎంపిడిఓ ప్రభు, కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు ఎలిసే శాంతిభూషణ్, జింక శ్రీనివాస్, జెడి సుమాన్, ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 'చెరువు' సర్వే కోసం ఆర్డీఓ వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొండ్రికర్ల గ్రామ చెరువు విస్తీర్ణం సర్వే చేయించాలని గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు ఆర్డీఓకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సర్వే చేయించి విన్నవించినా...గంగపుత్ర సంఘం వారి ఒత్తిడితో సర్వే చేయడం లేదని తెలిపారు. అనంతరం నీటి పారుదల శాఖ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్‌లెట్స్ దానం చేసిన బిజెవైఎం పట్టన ప్రధాన కార్యదర్శిలట

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని తిరుమల నర్సింగ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీదేవి అను మహిళకు ఓ పాజిటివ్ ప్లేట్‌లెట్స్ ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతున్న సమయంలో...మెట్‌పల్లి బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి, ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యుడు కలికోట శ్రీకాంత్ తెలుసుకుని వెంటనే వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కి వెళ్ళి స్వచ్ఛందంగా రక్తదానం చేశాడు.

## వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మల్లాపూర్ మండలంలో వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ రవీందర్ తహసీల్దార్‌కు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాలలో తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎస్సై నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడులు

### 'వార్త' కథనంకు స్పందన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
'ప్రభాతవార్త'లో ఇటీవల ప్రచురితమైన కథనానికి విశేష స్పందన రాగా...మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో ఎలాంటి లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారి ఇళ్లల్లో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కొమ్ముల చిన్నారెడ్డి, అయ్యోరి దశరథం ఇద్దరి వద్ద నుండి రూ.4లక్షల10వేల విలువగల 6 ప్రామిసరి నోట్లు, రెండు బ్యాంక్ చెక్కులను స్వాధీనం చేసుకుని వారిద్దరిపై కేసు నమోదు చేశారు.

# వైభవంగా కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాలు

### -గణనాథులో సేవలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద వినాయక నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా పట్టణంలోని ఆయా వీధులలో నెలకొల్పిన గణనాథ మండపాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఆయా మండపాలలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. కాగా గణపతి మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



### బ్రిలియంట్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో సాముహిక వినాయక, సత్యనారాయణవ్రత పూజలు....

వినాయక నవరాత్రులను పురస్కరించుకుని పట్టణంలోని బోయవాడలోని బ్రిలియంట్ స్టార్ యూత్ వినాయక మండపం వద్ద సాముహిక వినాయక సత్యనారాయణ పూజలు బుధవారం నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో నూతన దంపతుల జంటలు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పారిపెల్లి రాజేష్, నాగుల ప్రశాంత్, వాల్గొట్ నరేష్, శశి, వెంకటేష్, హరీష్, సాయితేజ, మనికాత్, రాణదీప్, పాల్గొన్నారు.

# రైతు భరోసా చెక్కు అందజేత

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
పాడి రైతు భరోసా పథకం ద్వారా మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో గంగాధరి చంద్రశేఖర్ మృతిచెందడంతో కరీంనగర్ డైరీ నుండి రూ.5వేలు రైతు భరోసా చెక్కుని మృతుని కుటుంబ సభ్యులకు కరీంనగర్ డైరీ జగిత్యాల మేనేజర్ జి.రవీందర్‌రావు బుధవారం సూపర్‌వైజర్ బి.నరేష్, గ్రామ పాలకేంద్రం, అధ్యక్షులు సుర నర్సయ్య, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజారెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల సత్యనారాయణగౌడ్, నాయకులు పుల్ల నాగయ్య, కుర్మ దేవేందర్, పాల కేంద్రం కార్యదర్శి చకినాలశ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## 32వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
మండలంలోని జగ్గాసాగర్ గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నూతన మండల కేంద్ర ఏర్పాటు కొరకు చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఉధృతంగా కొనసాగుతుండగా...బుధవారంతో 32రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్న జగ్గాసాగర్ గ్రామాన్ని వెంటనే నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహరం కార్యక్రమం




మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సాయంత్రం హరితహరం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల హరితహరం కో ఆర్డినేటర్ బిల్లా రాజేందర్, కళాశాల ఉపన్యాసకులు మనోజ్‌కుమార్, వెంకటయ్య, మధుబాబు, గట్టయ్య, అంజయ్య, శరణ్యతో పాటు బోధనేతర సిబ్బంది సతీష్, లక్ష్మినారాయణ, భూలక్ష్మిలు పాల్గొనగా...ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హరితహరం కార్యక్రమం వల్ల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని, కళాశాల వాతావరణాన్ని చూస్తే ఇంటి వాతావరణం మరిచి పోయేలా ఉన్నట్లు అవుతుందన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. కళాశాల ప్రహరీ గోడ చుట్టూ మొక్కలునాటుతామని హరితహర కార్యక్రమంను విజయవంతం చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి మొక్కకు క్యూఆర్ కోడ్‌ను అమర్చామని దాంతో ఈ కోడ్ ద్వారా మొక్క వివరాలు పూర్తిగా తెలుస్తాయని తెలిపారు.

## నూతన పెన్షన్ లబ్దిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతన పెన్షన్‌లను లబ్దిదారులకు ఇటీవల పంపిణీ చేయగా తీసుకోని వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, నూతన పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
వినాయక నిమజ్జనం సందర్భంగా ఆర్డీఓ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, డిఎస్పి రవీందర్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్సై సదాకర్‌లు పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వినాయక నిమజ్జనంకు వెళ్ళే రహదారులలో గుంతలను మొరంతో పూడ్చి రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంట్ వైర్లను తీసివేయాలని వట్టివాగు వద్ద డస్ట్ వేయాలని, నిమజ్జనం రోజు రహదారులలో మంచినీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే చీకటి లేకుండా లైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వట్టివాగులో పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అరుణ్‌కుమార్, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, ముజీబ్, మహేష్ పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేసే జర్నలిస్టులు నిస్వార్థ సేవకులు




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు నిస్వార్థ సేవకులని పలువురు వక్తలు అన్నారు. రామగుండం యూనిట్ ఆర్యవైశ్య అఫిషియల్స్, ప్రొఫెసనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గోదావరిఖని గౌతమీనగర్‌లో పలువురు జర్నలిస్ట్‌లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలు వార్త పెద్దపల్లి జిల్లా బ్యూరో గడ్డం రవీందర్‌తోపాటు పత్రికా, మీడియా రంగంలో సేవలందిస్తున్న పలువురు జర్నలిస్టులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రేయనక, పగలనక, ఎండనక, వాననక సమాజ కోసం పని చేసేది కేవలం జర్నలిస్టులు మాత్రమేనని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు ప్రతిపక్ష బాధ్యత వహిస్తూ ప్రభుత్వానికి సమస్యలను ఎత్తి చూపుతూ వాటి పరిష్కారంలో కీలక భూమిక పోషిస్తారని అన్నారు. ప్రజల సమస్యలు, సమాజ హితం కోసం పని చేసే జర్నలిస్ట్‌లు సొంత ఇంటి కూడా లేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు జర్నలిస్ట్‌ల సేవలను గుర్తించి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు కోరారు.

# కార్పొరేటర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలి దేవి అత్త బాదె చంద్రమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం దశ దిన కర్మలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని కార్పొరేటర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ సాగంటి శంకర్, శంకర్ నాయక్, నాయకులు అయిలి శ్రీనివాస్, మేడి సదయ్య తదితరులున్నారు.

# ఎక్స్‌ప్లోరిక పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ్ పురస్కారం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

నగరంలోని జ్యోతినగర్ ఎక్స్‌ప్లోరిక పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించిన 2022 స్వచ్ విద్యాలయ్ పురస్కారం అవార్డు లభించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవార్డు పొందిన ఏకైక ప్రైవేట్ పాఠశాలగా గుర్తింపు పొందిందని ఎక్స్‌ప్లోరిక పాఠశాల చైర్మన్ డాక్టర్.ఇ.ప్రసాదరావు తెలిపారు. ఎక్స్‌ప్లోరిక పాఠశాలలో నీటిపారిశుధ్యం, కోవిడ్ నియమాలు, టాయిలెట్స్, హాండ్ వాష్ నిర్వహణలో పిల్లల ప్రవర్తనలో కూడా ముందంజలో ఉందని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని అవార్డు ప్రధానోత్సవం జరిగిందన్నారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్టకు, ఎంఎల్‌సి సర్వత్తోమ్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తెలంగాణ పాఠశాల సంచాలకులు దేవసేన, ఐఏఎస్ చేతుల మీదుగా స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డు ప్రధానోత్సవంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోం మంత్రి మహమ్మద్ అలీ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొని అవార్డు ప్రధానం చేశారు.



# వైభవంగా గణపతి నిమజ్జనోత్సవాన్ని చేపడుతాం

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

నవరాత్రులు భక్తులచే పూజలు అందుకొని శుక్రవారం నాడు నిమజ్జనానికి తరలిరానున్న గణపతుల నిమజ్జనోత్సవాన్ని వైభవంగా చేపడుతామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గణపతి నిమజ్జనం ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం నాడు జరిగే గణపతి నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పారు. గోదావరి వద్ద ప్రత్యేకంగా 3 క్రేన్లు, 20 ఫ్లాట్ ఫామ్‌లో నిమజ్జనానికి ఏర్పాటు చేశామని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్ వారి సహకారంతో నిమజ్జనోత్సవానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, నాయకులు దీటి బాలరాజ్, నారాయణదాసు మారుతి, చిప్ప రాజేష్, గణేష్, నిమజ్జన ఉత్సవ కమిటీ బాధ్యులు మైస రాజేష్, సురేందర్ గౌడ్ తదితరులున్నారు.

### శ్రీ విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా వర్ధిల్లాలి...

రామగుండం నియోజక వర్గ ప్రజలందరూ శ్రీ విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా వర్ధిల్లాలని ఎమ్మెల్యే చందర్ వేడుకున్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని గణేష్ మండపంలో శ్రీ లక్ష్మి నరసింహా మహాగణపతి హోమాన్ని నిర్వహించారు.

# ఆర్జీ 1 జిఎంను కలిసిన మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణను రామగుండం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. సింగరేణి సంస్థ నిధులతో రామగుండంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీకి సంబంధించి సివిల్, ఎలక్ట్రికల్ పనుల గురించి ఈ సందర్భంగా జిఎంతో ప్రిన్సిపాల్ మాట్లాడారు. త్వరలో అడ్మిషన్ మొదలు కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీకి అవసరమైన వసతుల పురోగతి గురించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, మెడికల్ సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండల కేంద్రంకు చెందిన ఆపిల్ కిడ్స్ పాఠశాల, కంఫర్ట్ గ్రామర్ స్కూల్‌లకు చెందిన ఉపాధ్యాయులు కాస రేణుక, నల్లవెల్లి భారతీలకు పెద్దపల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు అబ్బు కేశవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి డి.మాధవి చేతుల మీదుగా బుధవారం అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు ఆపిల్ కిడ్స్ కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి, కంఫర్ట్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ వినయ్ కుమార్‌లతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలి




యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వినాయక చవితి నవరాత్రుల అనంతరం ఈ నెల 9న జరిగే నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరపాలని సామూహిక గణేష్ నిమజ్జన కమిటీ గౌరవ అధ్యక్షులు జగన్నాథ చార్యులు కోరారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 25 సంవత్సరాల క్రితం విహెచ్‌పి ఆధ్వర్యంలో సామూహిక గణేష్ నిమజ్జన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 31న ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు గణపతి ఉత్సవాల తరువాత 10వ రోజు నిమజ్జనం చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనానికి శుక్రవారం, మంగళవారం అంటూ ఏమీ ఉండదని, ఖచ్చితంగా 10వ రోజు నిమజ్జనం చేయాల్సి ఉంటుందని తెలిపారు. తెలంగాణ చౌరస్తాలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సామూహిక గణేష్ నిమజ్జన కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీలో సుమారుగా 70 వినాయక ప్రతిమలు ఉన్నాయని అన్నారు. భక్తులందరూ భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మూకిరి రాజు, బాలయ్య, సోమయాజులు, బెల్లంకొండ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

# డబ్ల్యూపిఎస్అండ్‌జిఎ క్రీడలను బహిష్కరించిన క్రీడాకారులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2022-23 సంవత్సరానికి సంబంధించిన వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్అండ్‌జిఎ) క్యాలెండర్ సర్క్యులర్‌లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ నేటి నుంచి జరగాల్సిన క్రీడా పోటీలను సింగరేణి ఆర్జీ 2 ఏరియా క్రీడాకారుల బహిష్కరించారు. ఈ మేరకు బుధవారం క్రీడాకారులు నిరసన వ్యక్తం చేశారు. టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్‌తో కలిసి ఈ సందర్భంగా అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. 45 సంవత్సరాలు పైబడిన వారు ఆడటానికి వీల్లేదని, ఒక క్రీడాకారుడు రెండు ఆటల కంటే ఎక్కువ దాంట్లో పాల్గొనడానికి వీల్లేదని, సెలవు దినాల్లోనే క్రీడలు ఆడాలని కొత్తగా స్పోర్ట్స్ సర్క్యులర్‌ను జారీ చేయడం పట్ల వారు క్రీడలను బహిష్కరించి నిరసన తెలిపినట్లు చెప్పారు.

# అన్నదానంలో పాల్గొన్న జిఎం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా బేస్ వర్క్‌షాప్‌లో నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద బుధవారం జిఎం ఎ.మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అన్నదానంలో పాల్గొన్న వారికి స్వయంగా వడ్డించారు. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి విఘ్నాలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని జిఎం ఎ.మనోహర్ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ జనరల్ సెక్రటరి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, యూనియన్ నాయకులు, బేస్ వర్క్ షాప్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులున్నారు.

# ఆసరా పెన్షన్లతో అండగా నిలుస్తున్న ప్రభుత్వం

## ఎక్లాస్‌పూర్ సర్పంచ్ సదానందం



మంథని రూరల్ - ప్రభాతవార్త

ఆసరా పెన్షన్లతో వృద్దులకు ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని ఈ పెన్షన్ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 107 ఆసరా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి 107 నూతంగా ఆసరా పెన్షన్లు మంజూరైయ్యాయని ఇంకా అర్హులైన వారికి పెన్షన్ రాకుంటేవారికి త్వరలో మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోపాటు, వార్డుసభ్యులు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రపురి సాహిత్య సౌదిష్టం పోస్టర్ అవిష్కరణ



మంథని - ప్రభాతవార్త

ఈనెల 10న మంథని విద్యార్థియువత ఆధ్వర్యంలో నిర్వహించనున్న సాహిత్య సమ్మేళన కార్యక్రమంలో భాగంగా మంత్రపురి సాహిత్య సౌధిష్టం పోస్టర్‌ను బుధవారం మంథనిలో అవిష్కరించారు. ఈనెల 10న అంతర్జాతీయ స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో అనేక మంది కవులు పాల్గొంటారని నిర్వాహకులు కొండేల మారుతి తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన ్న కవులకు కొల్లారపు ప్రకాశ్‌రావు గౌరవార్దం పురస్కారం అందించబడుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఘంటసాలగా పేరు గడించిన రావికంటి మనోహర్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు లోకే సతీదేవి, వానమామలై నరసింహాచారి, మేడగోని రాజమౌళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తినైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం



మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో సిబ్బందికి వృత్తినైపుణ్యంలో శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంథని ఆర్టీసీ డిపోలో బుధవారం వృత్తినైపృుణత శిక్షణ శిభిరాలను డిఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 30వ తేదీ వరకు వృత్తినైపుణ్యత శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సంస్థ అభివృద్ది ప్రయాణికులకు కల్పించే సౌకర్యాలు, కొరియర్, పర్స నాలిటి డెవలప్‌మెంట్ తదితర అంశాల్లోనిపుణులతో భోధించనన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ వృత్తినైపుణ్యత తరగతులతో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు పాల్గొన్నారు.

# మంథని పట్టణం వరదముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపండి



## ముఖ్యమంత్రికి జడ్పీచైర్మన్ వినతి

మంథని - ప్రభాతవార్త

వరదల మూలంగా మంథని పట్టణం వరదముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జడ్పీచైర్మన్ పుట్ట మధు బుధవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకారణంగా మంథని పట్టణం బొక్కలవాగు వరదలతో మంథని మున్సిపాలిటీతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోకి వరదచొచ్చుక వచ్చి అనేక రకాలుగా ప్రజలు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. కాగా ముఖ్యమంత్రి సానుకూలంగా సమస్యను విని వెంటనే మంథని పట్టణంలోని బొక్కల వరదలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌ను సిఎం ఆదేశించినట్లు జడ్పీ చైర్మన్ తెలిపారు. కాగా మంథని ప్రాంత సమస్యను తెలిపిన వెంటనే దాని పరిష్కారం కోసం సిఎస్‌కు ఆదేశాలు జారీ చేయటం పట్ల జడ్పీ చైర్మన్ పుట్ట మదు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్‌గా మల్లికార్జున్ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి పార్టీ కన్వీనర్‌గా పి.మల్లికార్జున్ నియమితులయ్యారు. పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు వివేక్ వెంకటస్వామికి ప్రధాన అనుచరుడిగా గత రెండున్నర దశాబ్దాల కాలంగా మల్లికార్జున్ వివేక్ కుటుంబ సభ్యులకు సైతం విదేయుడిగా ఉంటున్నారు. మల్లికార్జున్ రాజకీయ జీవితం అంతా వివేక్ వెంకటస్వామి చుట్టూ విధేయతతోనే ఉంటుంది. వివేక్ కూడా మల్లికార్జున్‌కు తగిన గౌరవం ఇస్తారు. మల్లికార్జున్ నియామకం పట్ల ఈ ప్రాంతంలోని భాజాపా వర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బండి సంజయ్, వివేక్‌లను కలిసి మల్లికార్జున్

ఇది ఇలా ఉండగా మల్లికార్జున్ బుధవారం నాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ నాయకులు వివేక్ వెంకటస్వామిని కలిశారు. తనపై ఉన్న విశ్వాసంతో తనకు ఇచ్చిన బాధ్యతను పార్టీ నాయకత్వం సూచన మేరకు పని చేస్తానని అన్నారు. ఒక నియోజక వర్గం కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా తన కార్యాచరణ ఉంటుందని తెలిపారు.

# దేశంలో అన్నివర్గాలను ఏకం చేయటానికే భారత్‌జోడో యాత్ర

## రాహూల్‌గాంధీ పాదయాత్రను విజవంతం చేయండి... ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు



మంథని - ప్రభాతవార్త

దేశంలోని అన్నివర్గాల ప్రజలను ఏకం చేయటానికి కన్యకుమారి నుండి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ భారత్‌జోడో పేరుతో 3,500 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నాడని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం రాహూల్‌గాంధీ భారత్‌జోడో పాదయాత్ర సందదర్భంగా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహూల్‌గాంధీ చేపట్టే పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భారతదేశం అన్నివర్గాల ప్రజలదని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా మేమున్నామని భరోసాకల్పించటానికి రాహూల్‌గాంధీ పాదయాత్రద్వార ముందుకు సాగుతున్నాడని ఆయన అన్నారు. ప్రస్తుతం ఎన్డీలోని బిజెపి పాలనలో ఎంతో ప్రజానీకం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భారతదేశం మన అందరిది అని చాటిచెప్పటానికి జోడో యాత్రను రాహూల్‌గాంధీ చేపట్టారన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా తెలంగాణలో జరిగే పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా భారత్‌జోడో పాదయాత్ర చేపట్టిన రాహూల్‌గాంధీ యాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావాలని ప్రకృతివైపరీత్యాలు ఎక్కడాల ఏకుండా సజావుగా సాగాలని రాహూల్‌గాంధీ ఆయురారోగ్యాలతో దేశం అంతా జోడో యాత్ర చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్, బ్లాక్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, ముత్తారం అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, మున్సిపల్ కౌన్సిలర్లుపెంద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, నాయకులు జంజర్ల శేఖర్, పేరవేన లింగయ్యయాదవ్, బిసి సెల్ ఇంఛార్జీ బండారి ప్రసాద్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, వేల్పుల పోచం, రాంరాజశేఖర్, గోటికార్ కిషన్, మద్దెల రాజయ్య, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భరోసా సిఎంసహాయ నిధి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని ఆర్ధిక పరిస్థితులున్న నిరుపేదలకు భరోసా సిఎం సహాయ నిధి నిలుస్తుందని కమాన్‌పూర్ తెరాసా మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన కుంభం ఓదెలుకు 23వేల రూపాయల, అనవేన వెంకటేష్‌కు 20వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు తెరాసా మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి లబ్ధిదారులకు బుధవారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌పేట సర్పంచ్ కొండ వెంకటేష్, సిద్ధిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, మండల తెరాసా యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు ఎద్దు రాజయ ్య, యూత్ గ్రామ అధ్యక్షుడు కిట్టు, నాయకులు అనవేన వేణు, కొలిపాక శంకర్, ఇరుగురాల లక్ష్మణ్, ఇరుగురాల కిష్టయ్య, పిడుగు ఓదెలు, పిడుగు రాజేందర్, అనవేన నర్స య్య, కుమ్మరి వెంకటి, రంగం చంద్రయ్య, ఇరుగురాల లక్ష్మయ్య, దబ్బెల రాజయ్య, సాంబయ్య తదితరులున్నారు.



# ముత్తారం మండలంలో వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజలు

## వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

ముత్తారం, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్కారం గ్రామంలో లక్ష్మిగణపతి వినాయక మండపంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే ఖమ్మంపల్లి గ్రామంలో నవయువ యూత్, గౌడ వాడ, యాదవ కాలనీ, ఎస్సీ కాలనీలలో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



# అసెంబ్లీలో ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య నిలదీసేందుకు సిద్ధమవుతున్న విపక్షాలు

**- కాంగ్రెస్ శ్రీధర్‌బాబు, జీవన్ రెడ్డి**

**- భాజాపా ఈటెల రాజేందర్, రఘునందన్**






**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్ఎఫ్‌సిఎల్ సమస్యపై అసెంబ్లీలో చర్చించేందుకు విపక్ష పార్టీలు సిద్ధమవుతున్నారు. ఈ నెల 12, 13వ తేదీన సోమవారం, మంగళవారం జరిగే శాసన సభ సమావేశాలలో కొచ్చిన్ అవర్లో స్పీకర్ అనుమతి పొంది మాట్లాడేందుకు కాంగ్రెస్, భాజాపా పార్టీలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మామూలు కాంట్రాక్టు ఉద్యోగం కోసం లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేయడం, ఆ ఉద్యోగాలు కూడా కేవలం ఏడాది కాలానికే తొలగించడం, తద్వారా తీవ్ర మనస్థాపం చెందిన ఒక యువకుడు గత పన్నెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. ఆ ఘటన మరువక ముందే మరో రెండు, మూడు రోజుల క్రితం రామగుండం ప్రాంతంలోని పాలకుర్తి మండలతం, ముంజంపల్లి గ్రామానికి చెందిన మరో యువకుడు పురుగుల మందు తాగి కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు... ఇదంతా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బంధువులు, అత్యంత సన్నిహితులు ఈ అక్రమ వసూళ్లు చేశారని, ఇక్కడి బాధితులు చెబుతున్నారు. మామూలుగా నెలకు 10 నుంచి 14వేల రూపాయలు వచ్చే కాంట్రాక్ట్ పనికి ఎమ్మెల్యే పేరును వాడుకొని దాదాపు 790 మందిలో కనీసం 600 మంది వద్ద నుంచి 6 నుంచి 12లక్షల రూపాయలు ఇలా పెద్ద మొత్తంలో దాదాపు 45 కోట్ల రూపాయలు చేతులు మారాయని ఇక్కడ ప్రచారం జరుగుతుంది. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద మొత్తంలో అక్రమంగా వసూళ్లు జరగ లేదని ఈ ప్రాంత ప్రజల మనోగతాన్ని అర్థం చేసుకొని అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇచ్చే అవకాశం ఉంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో ఉద్యోగాల నియామకం కోసం భారీ అవినీతి, ఆరోపణలు వచ్చాయి. ఇందులో కాంట్రాక్టు కార్మికుల నియామకం కోసం పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ఆమగుండం పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువకులను మోసం చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఇవి పర్మినెంట్ ఉద్యోగాలు అని, ఇందుకు నెలసరి వేతనం 25వేల రూపాయలు ఉంటుందని, భవిష్యత్‌లో 40వేల రూపాయలకు పెరుగుతుందని, కంపెనీ క్వార్టర్ సౌకర్యం ఉంటుందని, పిల్లలకు పాఠశాల, కుటుంబానికి మెడికల్ సౌకర్యం ఉంటుందని, పిఎఫ్ లాంటి అదనపు సౌకర్యాలు కల్పిస్తారని, ఈ ఉద్యోగం నీవు చేసేంత కాలం చేయవచ్చని, ఆ తరువాత వేరే వారిని పెట్టించుకోవచ్చని, అవసరమైతే వేరే వారికి అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని, ఇలా అనేక రకాల మాయ మాటలు చెప్పి నిరుద్యోగ యువకులను మోసం చేసి వారి నుంచి 6 నుంచి 12లక్షల రూపాయలు వసూలు చేసి ఈ మోసాలకు పాల్పడ్డారు. ఈ విషయంలో ఇటీవల కాలంలో దాదాపు ఆగిపోయిన మావోయిస్టులు సైతం ఆర్ఎఫ్‌సిఎల్ అంశంపై బాధితులకు వెంటనే డబ్బులు వాపస్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరిస్తూ పత్రిక ప్రకటన చేశారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కుంభ కోణం, ఇందులో నిషేధిత మావోయిస్టు పార్టీ హెచ్చరిక దరిమిలా రామగుండం ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పాడ్డాయి. సమస్య పరిష్కరిస్తానని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పలుమార్లు ప్రకటనలు కూడా చేశారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క బాధితునికి ఒక్క రూపాయి వాపస్ చెల్లించినట్లు ఎమ్మెల్యే ప్రకటించ లేదు. అలాగే గత పన్నెండు రోజుల క్రితం మృతి చెందిన ముంజ హరీష్ కుటుంబానికి కూడా ఆయన ఇచ్చిన డబ్బులు వాపస్ ఇస్తూ, అతని భార్యకు ఉద్యోగంతోపాటు ఆర్థిక సహాయం, ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం నుంచి ఇప్పిస్తామన్న ఆర్థిక సహాయం కూడా అందలేదు. ఏది ఏమైనపటికీ అసెంబ్లీ చర్చకు వచ్చిన, రాకున్నా మృతుని కుటుంబానికి సహాయం వెంటనే అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# నిఘా నీడలో వినాయక నిమజ్జన శోభాయాత్ర

**- ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత**

**- నిమజ్జన ప్రాంతాల్లో గత ఈతగాళ్లు, పోలీసుల భద్రత**

**- శోభాయాత్రలో డిజెలకు అనుమతి లేదు - రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన శోభయాత్ర పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలందరూ ఆనందంగా శోభయాత్రలో పాల్గొనడానికి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎలాంటి రూమర్స్‌ను నమ్మరాదని, అవసరం అనుకుంటే దగ్గరలోని సిబ ంది గానీ, పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వధంతులు నమ్మవద్దని సూచించారు శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ ఉంటాయని, కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలని, మద్యం తాగి వాహనాలు నడుపరాదని, మద్యం తాగి గణేష్ వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజెలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదని, టపాకాయలు కాల్చరాదని చెప్పారు. నిమజ్జన ప్రాంతాలలో గత ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, అయితే మండపాల నిర్వహకులు చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకు రావద్దని సూచించారు. నిర్దేశించిన విధంగా క్రమపద్ధతిలో శోభయాత్రలో పాల్గొనాలని పోలీసు శాఖ సూచనలు పాటించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షనలో రాజీ పడేది లేదని, సమస్యలు సృష్టించే ప్రయత్నంలో ఎవరూ చేసిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన, నిబంధనలను అతిక్రమించిన సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతున్న తెలంగాణ

**- ఓర్వలేకనే రాష్ట్రంపై బిజెపి నాయకుల కుట్రలు**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని 8 ఏండ్ల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అభివృద్ధి,సంక్షేమంలో దూసుకుపోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.బుధవారం వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ప్రభుత్వం ద్వారా నూతనంగా మంజూరైన 1624 ఆసరా పింఛన్లు మంజూరి పత్రాలు 48 మంది లబ్దిదారులకు,49 లక్షల రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు ఇట్టి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని ఉచిత సంక్షేమ పథకాల్లో దేశం లోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు.ఇలాంటి పథకాలు చూసి దేశంలోని రాష్ట్రాలు కెసిఆర్ లాంటి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి కొప్పుల పేర్కొన్నారు.ఇది నచ్చని బిజెపి నాయకులు మన రాష్ట్రంపై కుట్రలు చేస్తూ ఉచిత పథకాలను నిలిపివేయాలని,రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి చేస్తుందని ఆరోపించారు.ప్రభుత్వ కంపెనీలు ప్రయివేటు పరం చేస్తూ,ఎల్ఐసి ని అమ్మేసి,జిఎస్టీ తెచ్చి ధరల పెరుగుదలతో పేదల నడ్డి విరుస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అబద్దాలు చెప్పి మోసం చేస్తోందని,సింగరేణిని కూడ అమ్మాలని చూస్తుందని మంత్రి దుయ్యబట్టారు.వీరి మాటలు నమ్మవద్దని ప్రజా సంక్షేమం కోరే కెసిఆర్‌కు ప్రజలు అండగా నిలువాలని ఆయన కోరారు.వెల్గటూర్ మండలంలో అన్ని గ్రామాలకు సంబందించి 1624 నూతన పెన్షన్ లబ్దిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కూనమల్ల లక్ష్మీ లింగయ్య,జడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి,ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, ఎంపిపి వైస్ ప్రెసిడెంట్ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి,సింహాచలం జగన్,జుపాక కుమార్,గోళి రత్నాకర్,యేలేటి కృష్ణ రెడ్డి,మూగల సత్యం,పెద్దూరి భరత్, ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిడివో సంజీవరావు, తహశీల్దార్ రమేష్,పలువురు అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ బానోతు చందు నాయక్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ బానోతు చందు నాయక్ బుధవారం జమ్మికుంట పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వ్యాదీ నిరోధక టీకాల మీద కోవిడ్ వ్యాక్సినేషన్ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద రివ్యూ చేశారు. ముఖ్యంగా కోవిడ్ వ్యాక్సినేషన్ 18 సంవత్సరాలు పైబడిన అర్హులైన ప్రతి ఒక్కరు ప్రికాషనరీ డోస్ సామాజిక బాధ్యతగా గుర్తించి కోవిడ్ వ్యాక్సినేషన్ వేసుకోవాలని కోవిడ్ కట్టడిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ సాజిద్, శంకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ పంజాల ప్రతాప్, హెల్త్ ఎడ్యుకేటర్ పబ్బు రవీందర్, సూపర్‌వైజర్స్ రత్న కుమారి, అరుణ, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండపంలో రాహుల్‌హెగ్డే ప్రత్యేక పూజలు



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** వీర్నపల్లి మండలంలో బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే పర్యటించారు. హనుమాన్‌నగర్‌లోని వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్‌నగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెరాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ కళావతి, సర్పంచి దినకర్, ఎంపీటీసీ ఆరుణ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయక్, నాయకులు మల్లేశం, రాజేష్‌బాబు, సాయికిరణ్, రజినీకాంత్, అజయ్, వినోద్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు ఎడమల శైలేంధర్ రెడ్డి



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలంలోని వినాయక మండపంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి.వెంట తిరుపతి,చేను శ్రీకాంత్,బొమ్మిడి ప్రశాంత్, సిద్దు, రాజేష్, ముతేష్, శేఖర్, సుమంత్, ఎటిఎం మోడల్స్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా రాజన్న వినాయకుడి నిమజ్జనం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. భాద్రపద శుద్ద ద్వాదశి సందర్భంగా హవనం గావించి 11:15 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు పెద్ద సేవపై ఊరేగింపు చేపట్టి నవరాత్రుల విశేష పూజలు అందుకున్న గణపతిని ఆలయంలోని ధర్మ గుండంలో నిమజ్జనం చేశారు.



# ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకి భరోసా సుకన్య సమృద్ధి యోజన పథకం

### - తపాలా శాఖ సూపరిండెంట్ బండారి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకి భరోసా తపాలా శాఖ సుకన్య సమృద్ధి యోజన పథకం అని పెద్దపల్లి తపాలా శాఖ సూపరిండెంట్ బండారి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ... తపాలా శాఖ వారు 2 నుంచి 17వ తేది వరకు సుకన్య సమృద్ధి ఖాతా మహోత్సవం నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా అప్పుడే పుట్టిన అమ్మాయి నుంచి 10 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు ఈ ఖాతా కేవలం 250 రూపాయలు చెల్లించి సమీప పోస్టు ఆఫీస్‌లో ప్రారంభించవచ్చునని, ప్రారంభించినప్పటి నుంచి 15 సంవత్సరాల వరకు సంవత్సరానికి 250 రూపాయలు నుంచి 150000ల వరకు జమ చేసుకోవచ్చని తెలిపారు. మెచ్యూరిటి అయిన తర్వాత సంవత్సరానికి 7.6 శాతం చక్రవడ్డీతో కలిపి అందిస్తారని అన్నారు. సెక్షన్ 80సి ప్రకారం ఆదాయపు పన్ను రాయితీ కలదు. మెచ్యూరిటి అమౌంట్ పైన కూడా ఎలాంటి పన్ను చెల్లించనవసరం లేదని అన్నారు. ఉన్నత చదువుల కొరకు 50 శాతం డబ్బును విత్ డ్రా చేసుకునే సదుపాయం కలదని అన్నారు. ఖాతా ప్రారంభించడానికి పాప ఆధార్ కార్డ్, పుట్టిన తేది సర్టిఫికేట్, ఒక ఫోటోతో పాటు తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఒక ఫోటోతో ఏదైనా పోస్ట్ ఆఫీస్‌లో ఓపెన్ చేయవచ్చున్నారు. 15 రోజుల్లో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్, మానకొండూరు, వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల్లోని అన్ని పోస్ట్ ఆఫీస్‌లో ప్రత్యేక కౌంటర్లు తెరిచి సేవలు అందిస్తున్నామని, ఈ సదావకాశాన్ని అంగాన్‌వాడీ కేంద్రంలో, ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా ఖాతాలు, ఇతర టార్గెట్లు సాధించిన ఉద్యోగులకు ఎస్‌పి బండారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జమ్మికుంట పద్మశాలి భవన్ నుండి గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపాలా సూపరిండెంట్ జె. బండారి జమ్మికుంట తపాల పర్యవేక్షకులు ఏ. నరేష్‌తో పాటు రాజ్ కుమార్, మహేందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ఓనం పండుగ ఉత్సవాలు

### - కేరళ సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ఓనం పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ ఓణం ఆధునిక కాలంలో కూడా ఇంకా జరుపుకునే ఒక ప్రాచీన పండుగ. మలయళ మాసం చింగంలో వచ్చే కేరళ యొక్క వరికోత పండుగ, వర్షపు పువ్వుల పండుగ, పాతాళం నుండి మావెలి రాజు యొక్క వార్షిక ఆగమనాన్ని వేడుకగా చేసుకుంటాయి. చరిత్ర పూర్వం నుండి కేరళ ప్రజలు మవేలి చక్రవర్తిని పూజించటం మూలంగా ఓణం ప్రత్యేకమైందని అన్నారు. చరిత్ర ప్రకారం, మహాబలి పాలించిన సమయం కేరళకు స్వర్ణయుగం మహాబలి యొక్క ఈ ఆగమనమునే ప్రతి సంవత్సరం ఓణం పండుగగా జరుపుకుంటారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల పుష్పాలతో ముగ్గులు వేసి అలంకరించారు. విద్యార్థినులు కేరళ సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు వచ్చినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత రావు, రజిత రావు, కేరళ ఉపాద్యాయులు రాజేశ్, అనురాజ్, మోలీ బీజ్జు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటేలో బ్లూబెల్స్ విద్యార్థులకు పతకాలు

**కరీంనగర్‌స్పోర్ట్స్, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు అద్వితీయ ప్రతిభ కనబరిచారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 2 నుంచి 4 వరకు జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాఠశాలకు చెందిన కె.శ్రీహిత ఒక బంగారు, ఒక రజతం,



టి.శ్రీమన్ ఒక బంగారు పతకం , మరో విద్యార్థి సిద్దార్థ పటేల్ సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటారు. విద్యార్థులను పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బ్లూబెల్స్ విద్యాసంస్థల అధినేత జంగ సునీత మనోహర్ రెడ్డిలు అభినందించారు.



చదువుతో పాటు క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పిఈటీలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులున్నారు.

# చదరంగ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ చిల్డ్రన్స్ చెస్ చాంపియన్‌షిప్ వారు రంగినేని గార్డెన్స్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ చెస్ చాంపియన్‌షిప్‌లో స్థానిక మంకమ్మతోట పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 2వ తరగతికి చెందిన విద్యార్థి జి.శ్రీహిత అండర్ 7 క్యాటగిరీలో మొదటి బహుమతి, 4 వ తరగతికి చెందిన జి.శ్రీహాష అండర్ 9 కేటగిరీలో ప్రథమ బహుమతి, 3వ తరగతికి చెందిన డి హర్ష తృతీయ బహుమతిని సాదించారు. 7వ తరగతికి చెందిన ఎం.శ్లేయాస్ అండర్ 13 ప్రథమస్థానాన్ని, స్నేహిత అండర్ 11 కేటగిరీలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. జ్యోతిష్మతి విద్యాసంస్థల వారు రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన స్టేట్ లెవల్ చెస్ చాంపియన్‌షిప్‌లో కూడా పారమిత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి శ్రేయాస్ ద్వితీయ స్థానాన్ని సాదించినట్లు తెలిపారు. విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, రాకేష్, ప్రసూన, వినోదరావు, అనుకర్‌రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్, ప్రశాంత్‌లు అభినందించారు.

# అసెంబ్లీ సమావేశాల ద్వార ప్రజాసమస్యలను పరిష్కరించాలి

### - ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలు జరిపించాలి

### - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజాసమస్యలపైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలను కేవలం రెండురోజులకే పరిమితం కాకుండా మూడు వారాల పాటు నడిపించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం మంథనిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశంలో అధికార పార్టీ సభ్యులు ఎక్కువ మంది ఉండటంతో ఒకరిపైన మరోకరు కితాబులు ఇచ్చుకోవటానికే సభసమయాన్ని వినియోగించు కుంటున్నారని సంఖ్యాబలాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన జవాబుదారి తనంగా ప్రభుత్వం అసెంబ్లీలో నడుచుకోవాలన్నారు. అసెంబీల్లో ప్రతిపక్షాలు అడిగే ప్రతిప్రశ్న ప్రజలకు సంబంధించనది ప్రజలకోసమే అనుకోవాలన్నారు. ఏదోనామమాత్రంగా సమావేశాలు నిర్వహించి చేతులు దులుపుకునే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. రెండు రోజుల పాటు అసెంబ్లీ సమావేవాలు ఏర్పాటుచేసి ఏవిధంగా ప్రజాసమస్యలను పరిష్కారంచేస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుక రావటానికి కనీసం మూడు వారాల పాటు సభను నిర్వహించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరటం జరిగిందన్నారు. అదేవిధంగా సభ జరిగే సమయంలో స్పీకర్ ప్రతిపక్షాలకు ఎక్కువ సమయం కేటాయించే విధంగా చూపి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా సహకరించాలన్నారు. అసెంబ్లీ ద్వార ప్రజాసమస్యలను తెలుసకోవటంతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించే అవకాశం తీసుకోవాలన్నారు. ప్రతిపక్షాలు ప్రజాసమస్యలను లేవనెత్తటానికి సరైన సమయం ఇవ్వటం లేదని ఆయన అన్నారు. ఈనెల 12,13 తేదీల్లో నిర్వహించే సమావేశాల్లో ప్రతిపక్షాలకు ఎక్కువ సమయం ఇచ్చి ప్రజాసమస్యలను తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారం కాక రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని 23వేల మంది విఆర్‌ఏలు 45రోజుల నుండి ధర్నాలు చేస్తున్నారని వారికి మూడు నెలల నుండి వేతనాలు నిలిచిపోయాయని అన్నారు. అదేవిధంగా పంచాయితీల్లో పనిచేసే కారోబార్ల సమస్య పరిష్కారంచేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణిలో 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని వీరికి సమానవేతనం ఇవ్వాలని తాము సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకవచ్చామని కార్మికుల అండగా ఉండేవిధంగా ప్రభుత్వం హైపవర్ కమిటీని నియమించాలన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు వర్తింపజేస్తున్న లాబాల బోనస్ కాంట్రాక్టు కార్మికులకు వర్తింపచేయాలన్నారు. ప్రకృతివైపరీత్యాంతో పాటు మానవతప్పిదంతో జరిగిన వరదలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కింద నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా మంథనిలో వరదలతో నష్టపోయిన ప్రతి ఇంటికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గం ప్రజలకు ఉపయోగపడే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలన్నారు. రాష్ట్రంలోని సమస్యలను ఎత్తిచూపి ప్రభుత్వం దృష్టికితీసుకవచ్చే భాద్యతను తాము పూర్తిస్తాయిలో నెరవేరుస్తున్నామని అధికార పక్షం ప్రజల సమస్యలను పరిష్కరించటంతో పూర్తిగాస్తాయిలో విఫలమైందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్, బ్లాక్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, ముత్తారం అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, మున్సిపల్ కౌన్సిలర్లుపెండ్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, నాయకులు జంజర్ల శేఖర్, పేరవేన లింగయ్యయాదవ్, బిసి సెల్ ఇంఛార్జీ బండారి ప్రసాద్, సింగిల్‌విండో డైకర్టర్ రావికంటి సతీష్, వేల్పుల పోచం, రాంరాజశేఖర్, గోటికార్ కిషన్, మద్దెల రాజయ్య, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులిస్తే ఆసరా ఫించన్ ఇప్పిస్తామనే మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

### - రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** డబ్బులిస్తే ఆసరా ఫించన్ ఇప్పిస్తామనే మధ్యవర్తుల మాటలను నమ్మి మోసపోవద్దని రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావు ఒక ప్రకటనలో కోరారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఆసరా ఫించన్లు మంజూరవుతాయని వారు తెలిపారు. కొత్తగా మంజూరైన ఆసరా ఫించన్ల సొమ్ము నగదు రూపంలో చెల్లించడం కాకుండా ఆయా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమా అవుతుందని వారు తెలిపారు. కావునా ప్రజలు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. మధ్యవర్తులకు డబ్బులు చెల్లిస్తే నగర పాలక సంస్థ బాధ్యత వహించదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్వాడీ నాలుగవ కేంద్రాన్ని బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోషణమాసం కార్యక్రమంలో భాగంగా పిల్లల ఎత్తులు, బరువులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణమాసం కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఎత్తు బరువులు సక్రమంగా తీయాలన్నారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులను గుర్తించి అదనపు పోషకాహారాన్ని అందించాలన్నారు. పోషకమాసం కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో ఎల్లయ్యగౌడ్, సూపర్‌వైజర్ నిర్మలదేవి, పోషణ అభినయ్ కోఆర్డినేటర్ రాజకుమార్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.



## పాదయాత్రను విజయవంతం చేయండి

**చందుర్తి, ప్రభాతవార్త :**
ఏఐసిసి అధ్యక్షులు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో పాదయాత్రకు మద్దతుగా చందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చందుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జడ్పీటిసి నాగం కుమార్ తెలిపారు. బుధవారం చందుర్తి మండల కేంద్రంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి, జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి రాహుల్‌గాంధీ జోడో పాదయాత్రను చేపట్టారన్నారు. ఈ పాదయాత్రకు ప్రజలు, రైతులు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కోరారు. రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు మద్దతుగా గురువారం ఉదయం మూడపల్లి నుండి వేములవాడ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ హాజరవుతారన్నారు. ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మ్యాకల గణేష్, నాయకుల పులి సత్యం, గొట్టె ప్రభాకర్, వేల్పుల దేవస్వామి, భీమరాజు కనకరాజు, ఉలిసే ప్రసాద్, సంటి ప్రసాద్, మర్రి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.




## నిత్యాన్నదానాన్ని ప్రారంభించిన ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద జరిగే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎడమల మనెవ్వ బాల్‌రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. అనంతరం రమణారెడ్డి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందుకున్నారు. గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ ఆ వినాయకుని కృపతో సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ నిత్యాన్నదానంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం ప్రచార కార్యదర్శి ఎడమల హనుమంతరెడ్డి, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మండల రెడ్డి సంఘం ఉపాధ్యక్షురాలు ఆసాని లావణ్య రామలింగారెడ్డి, తంగళపల్లి రెడ్డి సంఘం యూత్ అధ్యక్షులు ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి దోర్నాల జయరాంరెడ్డి, ఉపాధ్యక్షులు బెంద్రం నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి అంకెల దుర్గారెడ్డి, కోశాధికారి ఆసాని బాలింగారెడ్డి, వార్డు సభ్యులు ఆసాని లక్ష్మారెడ్డి, సుద్దాల అరుణ, దోర్నాల సంజీవరెడ్డి, దోర్నాల జనార్దన్‌రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపం వద్ద అన్నదానం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇదే గ్రామానికి చెందిన గడ్డం చిన్న రాఘవరెడ్డి - లలితమ్మ తనయులు గడ్డం ఎల్లారెడ్డి, గడ్డం మధుసూదన్‌రెడ్డి, గడ్డం శ్రీధర్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జి, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కటకం చంద్రయ్య, బుర్ర వెంకట్‌గౌడ్, తాడిశెట్టి తిరుపతిరెడ్డి, గంప పవన్, కటకం రవి, కాసారపు గణేష్, సతీష్‌రెడ్డి, మామిడి రాములు, అంబాల శ్రీకాంత్, వికృతి శ్రీనివాస్, అంబాల చందుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## నృసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం 28.12 లక్షలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**
ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని



బుధవారం లెక్కించగా రూ.28,12,872 ఆదాయం సమకూరింది. జూన్ 23 నుండి సెప్టెంబర్ 7 వరకు 75 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 67 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 780 గ్రాములు సమకూరింది. ఉదయం నుండి సాయంత్రం వరకు హుండీ ఆదాయం లెక్కించగా ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, సభ్యులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తిలో పోషణ మాసోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు



ఎత్తులు బరువులు తీశారు. పిల్లలకు ఆకలి పరీక్షలు కూడా చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన పోషక పదార్థాలతో కూడిన స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో రవీందర్ హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ యొక్క సేవలను పిల్లలు, గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రదీప్, ఐకెపి ఏపీఎం రజిత, సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఎంపిటిసి పులి రేణుక సత్యం, అంగన్వాడీ ఉపాధ్యాయులు రాజూరి భూజ్యోతి, మంజుల, అనసూర్య, మహిళా సంఘం సీఏలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు గల అడ్డంకులను వెల్లడించాలి

**- టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో గత ఏడేళ్లుగా పదోన్నతులు లేక, గత నాలుగేళ్లుగా బదిలీలు, ఐదేళ్లుగా నియామకాలు లేక పాఠశాల విద్యారంగంలో తీవ్ర సంక్షోభం నెలకొన్నదని అన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 ప్రకారం జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులను విద్యాశాఖ పరిధిలోకి తీసుకువచ్చారు కనుక పదోన్నతులు ఇవ్వడానికి మార్గం సుగమం అయ్యింది అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా 2021 మార్చి 22 నాడు, 2022 మార్చి 10వ తేదీన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, విద్యాశాఖను ఆదేశించినట్లు అసెంబ్లీలో ప్రకటించారు. కానీ విద్యాశాఖ మంత్రి వేసవి సెలవుల్లో ప్రక్రియ చేపడదామని చెప్పి, ఏప్రిల్ 21, 25 తేదీల్లో ఎమ్మెల్సీలు, సంఘాలతో సమావేశాలు జరిపి వారం రోజుల్లో షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. ఉపాధ్యాయులు అంతా ఆశగా ఎదురు చూశారు కానీ నేటి వరకు షెడ్యూల్ ఇవ్వనేలేదని ఆరోపించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యామంత్రి న్యాయపరమైన అడ్డంకుల వల్లనే బదిలీలు, పదోన్నతులు ఆలస్యం అవుతున్నట్లు ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తుందని పేర్కొన్నారు. బదిలీలు, పదోన్నతులకు గల ఆటంకాలేమిటో వెల్లడించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుందని తెలిపారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించి బదిలీలు, పదోన్నతులు తదితర సమస్యలపై చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిఎస్‌యుటిఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఆడెపు శివకుమార్, అంబటి రమేష్, పర్కాల రవీందర్, వొద్యారం మధుసూదన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మ్యాక వెంకటేశం, చింతకింది నాగరాజులు పాల్గొన్నారు.



# పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామంలో కెవికె జమ్మికుంట వారి సౌజన్యంతో నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంటలో తీసుకోవాల్సిన మెలకువల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ - బిసి 1 (నాణ్యమైన పత్తి యాజమాన్యం) అసిస్టెంట్ పియు మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ.... రైతులు భూసారాన్ని పెంపొందించుకోవడానికి సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, ఘన జీవమృతం, నేలలో వేయాలని తెలిపారు. నేలలో పోటాష్ అను పోషకం లోపించడం వల్ల పూత పిందె రాలే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున పోటాష్ ఎరువులు తప్పనిసరిగా నేలలో వేయాలని తెలిపారు. ఎరుపు రంగు గుర్తు కలిగిన అత్యంత విషతుల్యమైన రసాయన మందులు పత్తిపై పిచికారి చేయడం వల్ల రైతులు అనారోగ్యానికి గురి అవుతారని పర్యావరణంలో ఉన్న ఇతర జీవరాశులకు హాని జరుగుతుందని తెలిపారు. రైతులు పురుగు మందులు పిచికారి చేయునప్పుడు మాస్క్ కంటి అద్దలు, అప్రాన్ ధరించాలని, 14 సంవత్సరాల లోపు చిన్న పిల్లలను, గర్భిణీ స్త్రీలను పురుగుమందు పిచికారి చేయునప్పుడు ఆ ప్రదేశంలో ఉండకూడదని తెలిపారు. రసం పీల్చు దోమల నివారణకు కాండానికి బొట్టు పద్ధతి, పసుపు రంగు స్టిక్కర్లు, వేప నూనె, వృక్ష సంబంధ కాషాయాలు పిచికారి చేయాలని తెలిపారు. గులాబి రంగు పురుగు నివారణకు లింగ కర్షక బుట్టలు, దీపపు ఏరాలను తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. రాబోయే సంవత్సరాలలో గులాబి రంగు నివారణకు పెరమూన్‌ను పూత మందుగా పత్తి మొక్కలకి పెట్టడం ద్వారా గులాబి రంగు పురుగు ఉధృతిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సహాయకుడు రాకేష్, అనిల్, గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సంపత్, రైతులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో హోరెత్తిన ఏజెంట్ల నినాదాలు

### -- 7వ రోజుకు చేరిన ఎల్ఐసి ఏజెంట్ల నిరసనలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఎల్ఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన కార్యక్రమం బుధవారానికి ఏడవ రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ రంగంలో దిగ్గజమైన ఎల్ఐసికి పునాదులైన ఏజెంట్లు పనలేని విధానాలతో ప్రస్తుతం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని యూనియన్ నేతలు వాపోయారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. అందులో బాగంగా జమ్మికుంట ఎల్ఐసి కార్యాలయం ముందు బుధవారం ఏడు రోజులుగా ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాలు చేపట్టి నినాదాలతో హోరెక్కించారు. డిమాండ్ల సాధన కోసం ఏజెంట్లు చేసిన నినాదాలు మిన్నంటాయి దీంతో ఐఎల్ఐసి కస్టమర్లు వారి నిరసన కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎల్ఐసి ఏజెంట్లు న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్‌టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మ్ఇన్సూరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాడ్యుటీని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లియాఫీ అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్జిట్ కుమారస్వామి, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముకిరాల సంపత్ రావు, ఏబూసి శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, బవానంద స్వామి, రమేష్, దేవాల్ రెడ్డి, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు న్యాయం చేయకుండా అక్రమ నిర్బంధాలా...???

### -- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం

మల్యాల, ప్రభాత వార్త:

రామగుండం ఎరువుల కర్మాగారంలో కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరిట జరిగిన అధికార పార్టీ నేతల అవినీతి బాగోతంపై బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రశ్నిస్తే పోలీసులను అడ్డం పెట్టుకుని అధికార పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ నాయకులను, బాధితులను సైతం అక్రమ నిర్బంధాలకు, బెదిరింపులకు పాల్పడుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో సహా 20 మందిని వెల్గటూర్ ప్రాంతం నుండి పోలీసులు మల్యాల స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం తదితరులు బుధవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంఘీభావం తెలిపి ప్రభుత్వం తీరు పై మీడియా ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని అనేక మంది వద్ద డబ్బులు తీసుకుని వారికి అన్యాయానికి గురిచేసిన వైనంపై జిల్లాకు చెందిన మంత్రి ఈశ్వర్ నైతిక బాధ్యత వహించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం సాగిస్తామన్నారు. ఉద్యోగాలు వస్తాయని టిఆర్ఎస్ నాయకులకు లక్షలు అప్పగించి దోపిడికి గురైన బాధితుడు హరీష్ బలవర్మరణంకు పాల్పడిన సంఘటన పై ప్రభుత్వం వాస్తవాలు తొక్కిపెట్టి నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అనేక మంది లక్షలు ముట్టజెప్పి అప్పుల పాలై నారని, టిఆర్ఎస్ నాయకుల మోసం బెదిరింపుల వల్ల బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారని, ప్రభుత్వం ఈ భాగోతంపై విచారణ చేపట్టకుండా న్యాయం కావాలని అడిగిన వారిని నిర్బంధించడం, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. లక్షలు ఇచ్చి మోసపోయిన బాధితులను కూడా పోలీసులు నిర్బంధించడం ఎంత వరకు సమంజసం ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఉద్యోగాల బాగోతంలో అవినీతికి పాల్పడిన వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి, లక్ష్మణ చారి, ఇమామ్, ముత్యపు అజయ్ పాల్గొన్నారు.



## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

బుధవారం కొత్తపల్లి పట్టణంలో మార్కెట్ విఘ్నేశ్వరుని మండపం వద్ద మార్కెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు హజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు చైర్మన్ రుద్రరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.



## మాయమైన భక్తుడి బైక్‌ని వెతికిపెట్టి అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి కోనరావుపేట మండలం నుండి బైక్ పై వచ్చిన మానుక రాజు అనే భక్తుడు తాను నిలిపిన చోట బైక్



కనిపించడం లేదని స్థానిక ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కు సమాచారం అందించగా ఈ మేరకు ఏఎస్ఐ శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి కొండగట్టు పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. కొండగట్టు మెట్లదారిలోని నీటి పంపు సమీపంలో బైక్ ఆచూకి లభించడంతో స్వాధీన పరుచుకుని బైక్ కు సంబంధించిన కాగితాలను పరిశీలించి విచారణ జరిపిన అనంతరం సదరు భక్తుడు రాజుకు బైక్‌ను అందజేశారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించే వినాయక



నిమజ్జన మహోత్సవం ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కార్పొరేషన్ డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ గట్టు స్వామి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువు చుట్టూ బారికేడ్ల నిర్మాణం, భూమి చదును చేసి డస్ట్ పోయించుటకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు. వచ్చే వినాయకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు,లైటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధు పథకంతో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### -- జమ్మికుంట తహశీల్దార్ రాజేశ్వరి

జమ్మికుంట, ప్రభాత వార్త:

దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళిత బంధు పథకం ద్వారా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సౌజన్య రైస్ అండ్ ఆయిల్ షాప్‌ను బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి తహశీల్దార్ రాజేశ్వరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







ఆదిలాబాద్ వార్త

# గిరిజనుల కోసం త్వరలో గిరిజన బంధు

**★ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

గిరిజన ప్రజల కోసం అతి త్వరలో గిరిజన బంధు కూడా ఇవ్వాలని సీఎం కేసీఆర్‌తో ఇటీవల మాట్లాడడం జరిగిందని, దీనికి సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో బుధవారం మండలంలోని 28 గ్రామ పంచాయతీలలోని అర్హులైన వారికి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఆసరా పింఛన్లు మండలంలోని మొత్తం 902 మందికి రావడం జరిగింది. వాటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల 54వేల ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా వేశారని, త్వరలో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తారని, యువకులందరూ ఎవరి పనుల్లో వారు ఎవరి జాబులల్లో వారు సంతోషంగా జీవించే కాలం దగ్గర్లో ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతారెడ్డి, ఎంపీటీసీ సుస్మిత రమేశ్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ వెంకటేష్, రైతుబంధు అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్‌వీ నాయకులు అబ్దుల్లా, రైతుబంధు డైరెక్టర్ సునీతారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు ప్రకాష్, బీసీ సెల్ అధ్యక్షులు మల్లేష్, సంయుక్త కార్యదర్శి బాలాజీ, టీఆర్ఎస్ మహిళ కన్వీనర్ రాంబాబు, మహిళా ఉపాధ్యక్షురాలు పల్లవి, నగేష్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోయాబీన్‌లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని సోయాబీన్‌లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చేనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోయాబీన్‌లో కొన్ని రకాలలో కాండము ఎండు తెగులు గమనించడం జరిగింది. దీని లక్షణాలతో భాగంగా ముందు ఆకులు పండుబారడం తర్వాత పసుపు రంగులోకి మారి మొక్కలు ఒక్కసారిగా ఎండిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. లక్షణాలు గమనించిన వెంటనే టబ్యూకోనజోల్ 25.9ఈసీ ఎకరానికి 200 లీ. నీటిలో 100 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలన్నారు. పత్తి పంటలో గులాబీ రంగు నివారణకు సైతం వేపనూనెను పిచికారి చేయాలన్నారు.

## గణపతి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

**✱ జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**✱ పెన్‌గంగా నది వద్ద వినాయక నిమర్జన ఏర్పాట్ల పరిశీలన**

ఆదిలాబాద్, ప్రభాతవార్త



జిల్లాలో వినాయక నిమర్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధతలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, దీనికి పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జైనథ్ మండలంలోని పెన్‌గంగా నది వద్ద నిమర్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గణపతి మండల సభ్యులను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిమర్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జనం ప్రదేశంలో నలువైపులా లైటింగ్, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భారీ గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు, అదేవిధంగా భారీ విగ్రహ నిమర్జనం కోసం క్రేన్లు సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వి ఉమేందర్, జైనథ్ సీఐ కోళ నరేష్‌కుమార్, ట్రాఫిక్ సీఐ కొంక మల్లేస్, జైనథ్ ఎస్సై బిట్ల పెరిసిస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అభినందించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎంపికైన క్రీడాకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 24,25వ తేదీల్లో మెదక్‌లో రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారిణులు ఆత్రం అంజలి, రజితలు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. ఈ క్రీడాకారిణులు జావెలిన్ త్రోలో రజత పతకాలు సాధించి ఈనెల 9 నుండి 12 వరకు గుంటూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలను సాధించాలని అడిషనల్ కలెక్టర్ ఆకాశించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ మణెమ్మ, ఏటిడిఓ క్షేత్రయ్య, గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల హెచ్‌ఎం ఉద్దవ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు మీనారెడ్డి తదితరులు ఉన్నారు.



## గ్రంథాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామ పంచాయతీలో దాతల సహాయంతో సిరికొండ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంను బుధవారం జిల్లా పాలానాధికారి సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. సిరికొండ యువసేన గ్రంథాలయం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, యువకులు ఇలాంటి మంచి పనులు చేస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. సిరికొండ యువసేన చేస్తున్న మంచి పనులు అందరి మనసులను గెలుచుకుంటుందన్నారు. ఈసిరికొండ యువకులకు గ్రామ పెద్దలు ఇస్తున్న ప్రోత్సాహం వీరిని మరింత మంచి పనులతో గ్రామానికి మంచి పేరు తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా, ట్రైనింగ్ కలెక్టర్ శ్రీజ, ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, ఎంపీడీఓ సురేష్, ఎంఆర్ఓ నర్సారాజ్, జడ్పీటీసీ కుంరం చంద్రకళ, సర్పంచ్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ పల్లెప్రకృతిని, సిరికొండ పాఠశాలను సందర్శించారు.

## విద్యార్థుల మరణాలను అరికట్టాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థుల మరణాలను అరికట్టాలని ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యాక్షుడు కేశవరావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానికగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పలు వసతిగృహాల్లో విద్యార్థుల మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, మృతిచెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనే పలు డిమాండ్‌లతో గురువారం కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ, క్రైస్తవుల సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, శంకర్, అంజన్న, తదితరులు ఉన్నారు.

## గులాబీ రంగు పురుగు నివారణపై అవగాహన

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని వాడూర్, కుంటాల(బి), లింగట్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు నివారణపై అవగాహన కల్పించారు. లింగ ఆకర్షక బుట్టల ఏర్పాటుపై ప్రదర్శన చేసినట్టు మండల వ్యవసాయాధికారి తెలిపారు. గులాబీ రంగు పురుగు నివారణకు రైతులు ముందస్తు చర్యల్లో భాగంగా లింగ ఆకర్షణ బుట్టలు ఎకరాకు 6న6 ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జైపాల్, ఆపర్ణ, గజేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యాక్షుడు కేశవరావు

## రిజర్వ్ డ్యామ్‌లో పడి విద్యార్థి మృతి

జైనథ్, ప్రభాతవార్త



మండలంలోని పదో తరగతి చదువుతున్న ప్రియాంక, ప్రీతిలు ప్రమాదవశాత్తు లక్ష్మీపూర్ రిజర్వ్ డ్యామ్‌లో పడిపోగా ప్రియాంక ప్రాణాలు కోల్పోయింది. ప్రీతి ప్రాణాలతో బయటపడి చికిత్స పొందుతుంది. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న ప్రమాద ఘటన పట్ల అడిగి తెలుసుకున్నారు. మార్చురీలో ఉన్న ప్రియాంక మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రీతి పట్ల మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జైనథ్ మండల అధ్యక్షుడు లింగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలవెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభావార్త

తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా వైభవోపేతంగా నిర్వహించి విజయవంతం చేసే విధంగా పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి డిజిపి మహేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన జాతీయ సమక్యత వజ్రోత్సవాలు విజయవంతం అయ్యేందుకు అన్ని శాఖల సమన్వయంతో కార్యచరణ ప్రకారంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా 119 శాసనసభ నియోజకవర్గాల కేంద్రాలలో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ, జిల్లా అధికారులు, ప్రజలు అందరు ఇందులో భాగస్వాములు అయ్యే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకొని 15 వేల మందితో ర్యాలీ నిర్వహించాలని, ప్రతి నియోజక వర్గానికి 10 వేల సాధారణ జాతీయ పతాకాలు, 50 పెద్ద జాతీయ పతాకాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ర్యాలీ సందర్భంగా రెపెరెపలాడే విధంగా చూడాలని తెలిపారు. ర్యాలీ అనంతరం ఒక వేదిక ఏర్పాటు చేయాలని, ర్యాలీలో పాల్గొన్న వారందరికీ నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. 17వ తేదీన జిల్లా కేంద్రాలలో ముఖ్య అతిథులచే జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదివాసీ భవన్, బంజార భవన్‌లను ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో 1.2 లక్షల మంది షెడ్యూల్డ్ కులాల వారు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 1.30 గంటల వరకు జిల్లాల నుండి షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజాప్రతినిధులు గ్రామ వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వరకు షెడ్యూల్డ్ తెగలకు చెందిన రైతు బంధు సమితి నాయకులు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ చేరుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీరిని హైదరాబాద్ తరలించేందుకు మండల కేంద్రాల నుండి ఆర్‌టిసి బస్సులు, త్రాగునీరు, ఆహార ఏర్పాట్లు చేయాలని, ఇందు కొరకు ప్రత్యేక నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 18న జిల్లా కేంద్రాలలో స్వాతంత్ర్య సమరయోధులు, రచయితలు, కవులు, ప్రముఖ కళాకారులను గుర్తించి సన్మానించాలని, ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల నిర్వహణ కొరకు జిల్లాలలో ప్రముఖ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ రంగులతో కూడిన వెలుగులతో సుందరీకరించాలని తెలిపారు. డిజిపి మాట్లాడుతూ.. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల నిర్వహణ మాదిరిగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల కొరకు ప్రణాళిక ప్రకారం పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది ఆయా సంబంధిత శాఖల సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి మాట్లాడుతూ... తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకల విజయవంతం కొరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల వారిగా అధికారులకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి అచల్ మహాజన్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త





## గణనాథున్ని దర్శించుకున్న ముస్లిం కుటుంబాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా భైంసా మండలం మాటేగాం, మహారాష్ట్రలోనఇ పాలజ్ కర్ర వినాయకులను బుధవారం రోజున రెండు ముస్లిం కుటుంబాలు దర్శించుకున్నాయి. కఉంటాల మండలం కల్లూర్‌కఉ చెందిన ఓ కుటుంబం మాటేగాం కర్ర వినాయకుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామానికి చెందిన ఎస్‌కె మక్బూల్ స్నేహితులతో కలిసి పాదయాత్రగా పాలజ్‌కు వెళ్లారు. సుమారు 50 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ పాలజ్ గణనాథున్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి..

నిర్మల్,ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్రలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. స్థానిక బంగల్‌పేట్ వినాయక సాగర్ చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9న శుక్రవారం జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వినాయక సాగర్ చెరువు పూర్తిగా నిండుకుందని, నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తగా గత ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే బారికేడ్లు, విద్యుత్ సౌకర్యం, తదితర పనులు చేపడుతున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఇందులో కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

నిర్మల్, ప్రభాతవార్త

దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ గ్రామానికి చెందిన గడ్‌చాంద భోజన్న మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయునిగా పనిచేస్తు విద్యార్థుల అభివృద్ధి, సామాజిక సేవ చేసినందుకు గాను 5 సెప్టెంబర్ 2022న ఉత్తమ ఉపాధ్యాయునిగా నిర్మల్ జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అందుకు గాను కాల్వ మాదిగ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం సభ్యులు టీచర్ నర్సయ్య, లెక్చరర్ నర్సయ్య, దమ్మ మహేష్, గడ్‌చాంద నర్సయ్య బొడ్డు గడ్డెన్న, సాయిప్రసాద్, తదితరులు పాల్గొని సత్కరించి అభినందనలు తెలియజేశారు.





## పేదోళ్ల దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్..

- లోలం శ్యాంసుందర్

లోకేశ్వరం, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వద్దులకు పెన్షన్లు అందించి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పేదోళ్ల దేవుడని మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు రాజురా గ్రామంలో బుధవారం ఇటీవలే మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అన్నివర్గాల వారికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాసా ప్రభుత్వం అని అన్నారు. ప్రతీ కుటుంబంలో 57 సంవత్సరాలు దాటిన అర్హులు కొత్త పెన్షన్‌లకు ప్రభుత్వం మంజూరు చేసి వీటితోపాటు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆరోగ్యశ్రీ సేవలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సమాయం అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రాష్ట్రంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపిడివో దేవెంధర్‌రెడ్డి, ఎంపిపి లలిత భోజన్న, తెరాసా మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సర్పంచ్‌లు సౌజన్య కపిల్, సుందరగిరి ముత్తగౌడ్, ఎంపిటిసి జైసాగర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు మేకలు మృతి

**- ఒకరికి స్వల్ప అస్వస్థత**

చింతలమానేపల్లి,ప్రభాతవార్త



మండలంలోని బాలాజీఅన్‌కోడ గ్రామానికి చెందిన గోమాసి లక్ష్మణ్ అనే వ్యక్తి బుధవారం మేకలను మేత కోసం గ్రామ సమీపంలోని చేనులోని వెళ్లగా ఒక్క సారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. దీంతో ఒక్క సారిగా పిడుగు పడడంతో రెండు మేకలు అక్కడికక్కడే మీతిచెందాయి. వాటి సమీపంలో ఉన్న లక్ష్మణ్ పృహ తప్పి పడి పోయాడు. ఆయనను వెంటనే చిక్సి కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## ఓటరు నమోదు పారదర్శకంగా చేపట్టాలి

జైనూర్,ప్రభాతవార్త

ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శంగా చేపట్టాలని ఎంపీడీఓ ప్రభుదయ, తహసీల్దార్ సాయన్నలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 జనవరి 31కు 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటు హక్కు కోసం జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సారి జరిగే ఓటరు జాబితాలో పేర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులు, నమోదు ప్రక్రియలో అన్ని శాఖల అధికారుల సమన్వయం ఉంటుందన్నారు. ఓటు జాబితాలో పేరు లేని వారు పేర్లు నమోదు చేసుకోవాలని, తప్పుఇదాలున్న వారు మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డు ఉన్న వారు ఆధార్ లింక్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మధుకర్, ఐకెపి ఏపిఎం సుజాత, ఏపివో నగేష్, ఈసి అంకుష్, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు ఉన్నారు.



# నిఘా నీడలో వినాయక నిమజ్జన శోభాయాత్ర

**● ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ● పోలీస్ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి ఐపిఎస్**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి ఐపిఎస్ (ఐజి) గారు స్పష్టం చేశారు. ప్రజలందరూ ఆనందంగా శోభాయాత్రలో పాల్గొనడానికి పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు ఎలాంటి రూమర్స్ (పుకార్లు) ను నమ్మరాదు. అవసరం అనుకుటే దగ్గరలోని సిబ్బంది గాని పోలీస్‌స్టేషన్ గాని సమాచారం అందించగలరు. శోభాయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి. కాబట్టి ప్రజలు దానికి అనకూలంగా సిద్ధం కావాలి. మద్యం త్రాగి వాహనాలను నడుపరాదు. మద్యం త్రాగి గణేష్ వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. డి.జెలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. టపాకాయలు కాల్చరాదు. గణేష్ మండపాల నిర్వహకులంతా మంచి కండిషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే శోభాయాత్రకు వినియోగించాలని సూచించారు. ఆధ్యాత్మిక వాతావరణం చక్కగా కనిపించే విధంగా చూడాలని, మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనవద్దని చెప్పారు. నిమజ్జన ప్రాంతాలలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని అయితే మండపాల నిర్వాహకులు చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకరావద్దని సూచించారు. నిర్దేశించిన విధంగా క్రమపద్ధతిలో శోభా యాత్రలో పాల్గొనాలని పోలీస్‌శాఖ సూచనలు పాటించాలని కోరారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర బందోబస్తు నిర్వహిస్తున్నామని వివరించారు.



రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, ఇరిగేషన్ అధికారులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎలాంటి చిన్న సంఘటన చోటు చేసుకోకుండా గణేష్ నిమజ్జనం మంచిర్యాల జోన్‌లో ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని అన్ని వైన్ షాపులను మూసి వేయించడం జరుగుతుందని, ఎవరైనా నిబంధనలు పాటించకపోయినా, శోభాయాత్రలో డిజెలు వినియోగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. శోభయాత్ర మార్గంలో వాహనం నుండి ఎటువంటి రాజకీయ ప్రసంగాల నినాదాలు చేయరాదు. నిమజ్జనం లేదా ఊరేగింపు కోసం గణేష్ విగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనం దారిలో లేదా ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర ఆపకూడదు. కుంకుమ, రంగులు లేదా గులాల్ బాటసారులపై, ప్రజలపై చల్ల/వేయకూడదు. రెచ్చగొట్టే ప్రసంగాలు/స్లోగన్‌లు లేదా రెచ్చగొట్టే భంగిమలు లేదా బ్యానర్‌లు లేదా ఏదైనా ఇతర చర్యల ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీసి చర్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించుకునేలా ఇప్పటికే అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఉత్సవ కమిటీల సభ్యులు, శాంతి సంఘం సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని మతాల పెద్దలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు చేయడం జరిగిందని సిపి గారు వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, సమస్యలు సృష్టించే ప్రయత్నం ఎవరు చేసినా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.



## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నస్పూర్, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్‌లోని శ్రీ విజయ గణపతి గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తులు విశేష పూజలు నిర్వహించి, 21 రకాల పిండి వంటలతో గణపతికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నీలం బానయ్య, భుంబత్తుల భూమయ్య, సూరం మోహన్ రెడ్డి, చేరాలు, కట్ల శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

ప్రభుత్వ వసతి గృహాల్లో, పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని జడ్పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని తెనుగుగూడలో అప్పర్ ప్రైమరి స్కూల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను భోజన శాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. భోజనం బాగుంటుందా టీచర్‌ల బోధన ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, సర్పంచ్ సీతారాం, ఉప సర్పంచ్ చంద్రశేఖర్ , హెచ్‌ఎం శంకర్, తదితరులు ఉన్నారు.



## దారిచూపిన దయామయుడు

**- మనిస్థిమితం లేని మనిషిని బాగు చేయించిన వాంకిడి ఎస్ఐ**

**వాంకిడి, ప్రభాతవార్త**





వినే చెవులు,.. చూసే చూపు... ఆడేకాళ్లు... చేతులు .. .స్పందించేవైతే.. సమాజంలో ఎంతో మంది అభాగ్యులకు దారి దొరుకుతుంది. ఇందుకు ఉదాహరణ కుమ్రం భీం జిల్లా వాంకిడి ఎస్ఐ దీకొండ రమేష్ మానవత్వాన్ని చాటి మతిస్థిమితం లేని మనిషిని బాగుచేయి సకుంటమంలో సంతోషాన్ని నింపిన వైనం... మండలంలోని నీంగాం గ్రామానికి చెందిన ఆదివాసి సోయం రఘు కుమారుడు సోయం విలాస్ (40) గత కొంత కాలంగా మనిస్థిమితం కోల్పోయి కుటుంబానికి ముగ్గురు పిల్లలను వదిలి గాలికి తిరుగుతున్న బాధజతుని ఉదంతాన్ని పాటగూడ సర్పంచ్ కిస్టు ద్వారా తెలుసుకున్న ఎస్ఐ వెంటనే బాధితుని కుటుంబాన్ని కలిసి భరోసా కల్పించి మతిస్థిమితం లేని విలాస్‌ను హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసి వైద్యశాలకు తరలించాడు. రెండు నెలల తర్వాత అందించిన వైద్యంతో మామూలు మనిషిగా మారటంతో రెండు రోజుల క్రితం ఎస్ఐ అతన్ని గ్రామానికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు కలిపాడు. మామూలుగా మనిషిగా మారి అందరిని గుర్తు పట్టడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు ఎస్ఐ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వారసంత ప్రారంభం

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త**



చింతలమానేపల్లి మండల కేంద్రంలో బుధవారం వారసంత ప్రారంభమయింది. మండల ఏర్పడ్డ నాటి నుండి వారసంత ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజల కోరిక తీరింది. కాగా సమీప గ్రామాల ప్రజలకు నిత్యావసర వస్తువులతో పాటు ఇతర వస్తువుల కొనుగోలుకు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. మండల నాయకులు, గ్రామస్థులు, ఎస్ఐ విజయ్ పూజా కార్యక్రమాలు నిర్వహించి వారసంత ప్రారంభించారు.

# మంచిర్యాల వార్త





## సింగరేణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**- ఈనెల 9న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలి**

**- బ్రాంచ్ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య**

**నస్పూర్, ప్రభాతవార్త**

సింగరేణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి ఏఐటియుసి శ్రీరాంపూర్, ఐకె గ్రూప్ బ్రాంచ్ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ1 గనిపై జరిగిన కార్యక్రమంలో మోతుకూరి కొమురయ్య మాట్లాడుతూ ఈనెల 9న జియం కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు గోడప్రతులను ఆవిష్కరించారు. కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌ను తిరిగి సింగరేణికి అప్పగించాలని, కార్మికులకు 2 గుంటల స్థలం కేటాయించాలని, గత ఆర్థిక సంవత్సంలో సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలపై 35% వాటా కార్మికులకు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్, మోతె లచ్చన్న, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, కామెర వేణు, బియ్యాల రాయలింగు, శ్రీనివాస్, వంశీక్రిష్ణ, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**నస్పూర్, ప్రభాతవార్త**

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం నస్పూర్ మండలంలోని పలు పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా పదోన్నతులు లేకుండా ఒకే క్యాడర్‌లో పదవీ విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు తప్పనిసరిగా అవసరం ఉన్న స్కావెంజర్లను తొలగించడం దారుణమని, తొలగించిన స్కావెంజర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను కాలయాపన లేకుండా తక్షణమే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఆర్థిక కార్యదర్శి చీర సమ్మయ్య, నస్పూర్ మండల కన్వీనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.







# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# కేజీబీవి విద్యార్థిని మృతి..

✷ జిల్లాలో ఆగని విద్యార్థుల మరణాలు

✷ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటున్న తల్లిదండ్రులు ✷ గత 13 రోజుల్లో ఐదుగురు విద్యార్థులు మృతి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని కేజీబివిలో 8వ తరగతి చదువుతున్న నగోసె ఐశ్వర్య(13) అనే బాలిక మృతి కుమ్రం భీం జిల్లాలో కలకలం రేపింది. కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన నగోసె శంకర్–నీలాబాయి దంపతులకు నలుగురు కుమార్తెలు కాగా మృతిచెందిన బాలికల మొదటి సంతానం. తమ బిడ్డ ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమాన్యం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ మృతదేహంతో విద్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతు తెలుపుతూ విద్యార్థి సంఘాల నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 25లక్షల పరిహారం, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, నియోజక వర్గ



నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, బీఎస్పి నియోజకవర్గ నాయకుడు అర్షద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం చేరుకుని కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ. 50వేల నగదును అందించారు. అంతే గాకుండా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని పరిహారం కింద రూ. 15లక్షల సహాయం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. విద్యార్థి మృతికి కారకులైన కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ స్వప్న, ఏఎన్ఎం భారతి, డ్యూటీలో ఉన్న టీచర్ శ్రీలతలను సస్పెండ్ చేశారు. దీంతో కుటింభీకులు ఆందోళన విరమించారు. కాగా జిల్లాలో గత 13 రోజుల నుండి విద్యార్థుల మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థి ఆలం రాజేష్ పదో తరగతి విద్యార్థి, తిర్యాణి ఆశ్రమ పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థి టేకం రమేష్, ఆసిఫాబాద్‌లో డిగ్రీ చదువుతున్న లావుడె సంగీత, సిర్పూర్‌లో 5వ తరగతి చదువుతున్న అశ్విని, అలాగే ఈ రోజు 8వ తరగతి విద్యార్థి ఐశ్వర్య వీరంతా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదువుతూ మృతిచెందారు. వీరి మృతికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటు కుటింభీకులు ఆరోపిస్తున్నారు. వరుస విద్యార్థుల మరణాలతో హాస్టల్‌లలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయంతో విద్యార్థులు గడపాల్సిన దుస్థితి నెలకొంది. తల్లిదండ్రుల్లోనూ తమ పిల్లల పట్ల ఆందోళన పెరుగుతుంది. ఫలితంగా ఈ రోజు పాఠశాలలోని విద్యార్థులు సెలవు పత్రాలు ఇచ్చి కళాశాల నుండి చాలా మంది వెళ్లిపోయారు. ఇలాగే కొనసాగితే హాస్టళ్లలో విద్యార్థులు ఉండే పరిస్థితి ఉండదు. కావున జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలలు, కేజీబివిలు , గురుకుల పాఠశాలలల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ద వహించాలని తల్లిదండ్రులు కోరారు.

## శివపల్లిలో కార్డెన్ సెర్చ్

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త**



చింతలమానేపల్లి మండలం లోని గూడెం గ్రామ పంచాయతీ శివపల్లి గ్రామంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు ఇళ్లలో క్షుణంగా తనిఖీ నిర్వహించారు. గ్రామస్థులతో డీఎస్పి మాట్లాడుతూ గ్రామంలో కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని యువత మంచి చదువులు చదువుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. గ్రామంలోని పిల్లలకు బిస్కెట్లు, పాలు పండ్లు పంపిణి చేశారు. ఆయన వెంట సీఐ బుద్దె స్వామి, పోలీస్ సిబ్బంది, ఎస్ఐ విజయ్ ఉన్నారు.



## 317 జీవో రద్దు కోసం ఉద్యోగుల ర్యాలీ

**బెజ్జూర్, ప్రభాతవార్త**

బెజ్జూర్ మండల కేంద్రంలో బుధవారం మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు 317 జీవోను రద్దుచేయాలని కోరుతూ ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో వల్ల స్థానిక కుమ్రం భీం జిల్లా నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని దీని వల్ల వారు మరో కొన్ని సంవత్సరాల పాటు నిరుద్యోగులుగానే మిగిలిపోతారని అన్నారు. అంతే గాకుండా ఈ జీవో వల్ల ఇతర జిల్లాల ఉద్యోగులు ఇక్కడ ఉద్యోగం చేస్తు తమ పిల్లలను, కుటుంబాలను వదిలి ఉండాల్సి వస్తుందని కావున ముఖ్యమంత్రి కేసిర్ తమ బాధలను అర్థం చేసుకుని 317జీవోను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ ర్యాలీలోమండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కొరకు స్థల పరిశీలన

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో అవర్ ఫుడ్ సంస్త ఆధ్వర్యంలో దాల్ మిల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కొరకు అవర్ ఫుడ్ సంస్థ జిల్లా అధికారి కొండగగొర్ల కమలాకర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ చింతగూడ గ్రామంలో దాల్ మిల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా చింతగూడ మరియు పరిసర చుట్టు పక్కల గ్రామాలలో పండిన కంది, శనగ, పెసర,మినుము పంటలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఆహార శుద్ది చేసే పప్పు దినుసులుగా మార్చవచ్చన్నారు. దీంతో రైతులు పండించిన పంటను ముడి సరుకు రూపంలో కాకుండా ఆహార శుద్ది చేసి పప్పు దినుసులుగా మార్చి అమ్మడి ద్వారా మంచి లాభాలు పొందవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 20 వేల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవర్ ఫుడ్‌తో గతంలోనే ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వాహకులకు ఎస్‌బిఐ బ్యాంకు సహకారంతో మిషనరి కొరకు రూ. 3.50 లక్షలు, వర్కింగ్ క్యాపిటల్ కొరకు రూ. 1లక్ష మొత్తం 4.50 లక్షలు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు 35శాతం సబ్సిడి ఉందన్నారు. అవర్ ఫుడ్ సంస్థ ద్వారానే టెక్నికల్ సపోర్ట్, సర్వీసింగ్, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందున్నారు. అవర్ ఫుడ్ సంస్థ ద్వారా దాల్ మిల్, వేరుశనగ గానుగ నూనె, మర్చి, పసుపు, మిల్లెట్స్, మిని రైస్ మిల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులో కల వలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నగేష్, కృష్ణలు ఉన్నారు.





## గణనాథుడికి 108 రకాల నైవేద్యాలు

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్‌లో గల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రతిష్టాపించిన వినాయక నవరాత్రులను పురస్కరించుకుని బుధవారం 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. దీంతో పాటు 108 మట్టి వినాయక విగ్రహాలను కూడా సమర్పించారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా భారతదేశ పటంను అలంకరించి పటం చుట్టు సమర్పించిన ప్రసాదాలను వినూత్న రూపంలో అమర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు. వీరికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు మైలారపు మురళీధర్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గడెపల్లి గోపాల్, కార్యదర్శి తూదూరు కృష్ణమూర్తి, కోశాధికారి కొలిపాక వెంకటేశ్వర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు గజ్జెల జయలక్ష్మి, కార్యదర్శి గడెపల్లి స్వాతి, కోశాధికారి యాంసాని నీలిమ, మహిళా సంఘం అధ్యక్షురాలు బండ భవాని, కార్యదర్శి తూదూరు కవిత, కోశాధికారి శోభారాణి, యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి సతీష్, కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి రాచకొండ కిరణ్, గజ్జెల సురేష్, కిషోర్, పప్పుల వెంకటేశ్వర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి బంగారు పతకం

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడిని డీవైఎస్ఓ మణెమ్మ అభినందించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో డీవైఎస్ఓ జిల్లాలోని పంగిడి మాదరకు చెందిన వ్యాయామ ఉపాద్యాక్షుడు లక్ష్మణ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 28న హైదరాబాద్‌లోని జింకనా క్రీడా మైదానంలో జరిగిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సివిల్ సర్వీస్ క్రీడల్లో జావలింగ్ త్రో పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చారని కొనియాడారు. ఈ క్రీడల్లో బంగారు పథకం సాధించడం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉద్దవ్, శకుంతల, క్షేత్రయ్య, తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

**- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల**



**ధర్మపురి, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్‌కు సంబంధించి నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ధర్మపురి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం పెన్షన్ మంజూరీ పత్రాలు పంపిణీ చేశారు. ధర్మపురి మండలానికి సంబంధించి 1568 మంది నూతన పెన్షన్ లబ్ధిదారులకు ఇట్టి మంజూరీ ప త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో దేశ రాజకీయాలో కీలకపాత్ర పోషిస్తారని, దేశ రాజకీయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అవసరం తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో టిఆర్ఎస్ దేశంలో భవిష్యత్తులో పాలన సాగిస్తే ఉచిత కరెంటు అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ముందుకు వెళ్తున్నారని, దేశంలో నాయకులందరూ ముఖ్యమంత్రికి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల్లో పేదలకు పంపిణీ చేసే పెన్షన్ కేవలం 75 రూపాయలు పంపిణీ చేశారని, మరికొంత కాలానికి 200లకు పెంచారని, అదే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 2016 వేలు, వికలాంగులకు 3016 పంపిణీ చేస్తున్నారని, పేదవారికి ఇంతకంటే లబ్ధి చేకూర్చడం ఏముంటుందని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సౌల్ల భీమయ్య, తహసీల్దార్ వెంకటేష్, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో స్వచ్ఛ వారోత్సవాలను నిర్వహించాలి

**- విద్యార్థినులతో సౌకర్యాలపై చర్చించిన కలెక్టర్**

**- వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**సుల్తానాబాద్,ప్రభాతవార్త :** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో స్వచ్ఛ వారోత్సవాలు పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని బాలికల సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడి వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుధ్య, త్రాగునీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమం కింద చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు అందించే ఆహారంపై అధిక శ్రద్ధ వహించాలని, నాణ్యతతో, వేడివేడిగా ఆహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ వసతి గృహంలో ఉన్న డార్మెంటరీ(పడక గది)పరిశుభ్రం చేయాలని, నీటి ట్యాంకును ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, గర్రెపల్లి గ్రామ సర్పంచ్ వీరగోని సుజాత, రమేష్‌గౌడ్ పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**వీర్నపల్లి, ప్రభాతవార్త:** నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు అడవిపదిరలో బుధవారం అకస్మికంగా పర్యటించారు. రహదారి వెంబడి నాటిన మొక్కలను చూశారు. అనంతరం పాఠశాలలో మన ఊరు మన బడి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన గ్రామసభలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాధకిషన్, డీడబ్ల్యూవో లక్ష్మిరాజం, డీపీఆర్వొఓ ధశరథం, తహసీల్దార్ తఫజుల్, ఎంపీడీవో భారతి, ఎంపీవో నరేష్, జడ్పీటీసీ కళావతి, సర్పంచులు సాగర్, దినకర్, ఎంపీటీసీ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలి

**- సెప్టెబర్ 16 నుంచి 18 వరకు నిర్వహించాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ డిజిపి మహేందర్ రెడ్డి, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజక వర్గాల హెడ్ క్వార్టర్స్‌లో 15వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలని, ప్రతీ నియోజక వర్గానికి 10వేల సాధారణ జాతీయ పతాకాలు, 50 పెద్ద జాతీయ పతాకాలు పంపిణీ చేస్తామని, వీటిని ర్యాలీ సందర్భంగా రెపరెపలాడే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా 17, 18 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాల గురించి వారు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యవ వజ్రోత్సవాల ఏర్పాట్లను చేయాలని, నియోజక వర్గం వారీగా అధికారులను కేటాయించడం జరుగుతుందిన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిసిపి సిహెచ్.రూపేష్, గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యా శాఖాధికారి మాధవి, జడ్పి సిఈవో శ్రీనివాస్, ప్రాంతీయ రవాణా అధికారి, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 2ను విస్తృతంగా సందర్శించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను జిఎం ఎ.మనోహర్ బుధవారం విస్తృతంగా సందర్శించారు. ఏరియా జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ముందుగా నిమ్ శిక్షణ కేంద్రం, సిమ్ టార్స్ శిక్షణ కేంద్రం, ఎంవిటిసి, యుఎంటిఐ శిక్షణ కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సెక్టార్ 3 డిస్పెన్సరీని సందర్శించి ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన బెడ్స్, మందులు తదితర వివషయాలను సిబ్బంది నుంచి అడిగి తెలుసుకొని డిస్పెన్సరీకి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్యం అందించే విధంగా డాక్టర్లు చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిస్పెన్సరీ సిబ్బంది జిఎంను ఘనంగా సన్మానించారు. అక్కడి నుంచి ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించి అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి మరమ్మత్తు కోసం వచ్చిన యంత్రాలను పరిశీలించారు. వారి వెంట ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, మెనేజర్ రంగారెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమీ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదిరులున్నారు.

# జనం గొంతుకలు విలేఖరులు



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** నిస్సహాయ జనాల గొంతుకలు విలేఖరులని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని తెరాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ప్రారంభించారు. సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. విలువలతో కూడిన జర్నలిజంతో జనాలకు సేవలందించారని తెలిపారు. దేశంలో పత్రికలు నాలుగవ స్తంభంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో దశరథం, జడ్పీటీసీ సభ్యురాలు కళావతి, ఎంపీపీ భూల, తహసీల్దార్ తఫజుల్, సర్పంచి దినకర్, ఎంపీటీసీ అరుణ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ రమేష్‌గౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఎల్లారెడ్డిపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మ బాల్‌రెడ్డి, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయక్, వైస్ ఎంపీపీ హేమ, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# కమీషనరేట్‌లో గణేషుని వద్ద సిపి ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, పెద్దపల్లి డిసిపి రూపేష్, అడ్మిన్ డిసిపి అఖిల్ మహాజన్‌లతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో ్పఊజలు నిర్వహిస్తున్నారని, ఎలాంటి విఘ్నాలు లేకుండా తాము మొదలు పెట్టిన పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోధరభావం, ఐక్యతతో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదే రీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతీ ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆర్ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు, ప్రసాద్, ఐటి కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాం ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.